RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




01 జనవరి 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:181







# హైదరాబాద్‌లో కూల్చివేతలు...

## హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా తీరుపై ఆగ్రహం

నోటీసులు జారీ చేసిన 24 గంటల్లోపే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీత

ఇలాగే వ్యవహరిస్తే కమిషనర్‌ను కోర్టుకు పిలిపిస్తామని హెచ్చరిక




హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పందించింది. నోటీసులు జారీ చేసి కనీసం 24 గంటలు కూడా గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని అసహనం వ్యక్తం చేసింది.

కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినప్పటికీ అదే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే మరొకసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారంటూ ఖాజాగూడలో హైడ్రా ఈరోజు నిర్మాణాలను కూల్చివేసింది. దీనిని సవాల్ చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు.

విచారణ సందర్భంగా నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోపే కూల్చివేసినట్లు హైకోర్టు గుర్తించింది. 24 గంటలే సమయం ఇస్తే ఎలా? నోటీసులు జారీ చేసిన బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రశ్నించింది. ఆక్రమణల తొలగింపుకు సంబంధించి చట్ట ప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఆదేశించింది. మరోసారి నోటీసులు ఇచ్చి... పిటిషనర్ వివరణ తీసుకున్నాక చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

# కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు వస్తేనే పురోగతి: కేసీఆర్

ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్న కేసీఆర్

2025లో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించిన కేసీఆర్

మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని వ్యాఖ్య

కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. 2025 కొత్త ఏడాది సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ ప్రకటనను విడుదల చేశారు.

అదే సమయంలో పురోగతి దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. 2025 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కాలప్రవాహంలో వచ్చే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా




స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు.

# ఈ సమయంలో రాహుల్ వియాత్నం టూరా : కేటీఆర్

లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ టాప్ లీడర్ రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో ఉందని ఈ సమయంలో రాహుల్ గాంధీ వియాత్నం పర్యటన ఆశ్చర్యకరంగా ఉందని విమర్శించారు. మంగళవారం ట్వీట్ చేసిన రాహుల్ గాంధీ.. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానించే డీఎన్ఏ కాంగ్రెస్ లోనే ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అన్నారు. పీవీకి కాంగ్రెస్ చేసిన అవమానాన్ని ప్రజలు మరిచిపోరన్నారు.












ప్రజాబలం

01 జనవరి 2025 బుధవారం

# సకారాత్మక జీవనశైలి మార్పులతో వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంచుకోలేమా !

2024 చరిత్రలో కలిసి పోతూ, 2025 తెర మీదికి వస్తున్నది. కొత్త సంవత్సరం కోటి ఆశల మూటలు తోడ్కొని రావాలని కోరుకుంటున్నాం. వ్యక్తిగత, సామాజిక, వృత్తిపరమైన, కుటుంబపరమైన బాధ్యతలతో జీవితం పయనిస్తున్నది. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఇతర రంగాల్లో ముందుకు పోగలుగుతాం. కొత్త సంవత్సర వేడుకల్లో మునిగి పోతున్న వేళ మనం రానున్న 12 నెలల్లో వ్యక్తిగత శారీరక, మానసిక ఆరోగ్యానికి తీసుకోవలసిన నిర్ణయాలను నేడు దృఢ కంపల్పంతో తీసుకుందాం. మన జీవనశైలిని మరింత సానుకూల దిశగా దశల వారీగా మార్చుకుందాం, ఆరోగ్య సౌభాగ్యాలను పెంచుకుందాం. మనం తీసుకోవలసిన లక్ష్యాలు అతి క్లిష్టమైనవి లేదా అతి సులభమైనవిగా ఉండకూడదు. అసాధ్యమైన లక్ష్యాలను ఎంచుకున్నపుడు వైఫల్యాలు వెక్కిరించి మానసిక విశ్వాసం సన్నగిల్లుతుంది. అతి స్వల్ప లక్ష్యాలను ఎంచుకున్నపుడు మన శక్తి సామర్థ్యాలు పూర్తిగా వినియోగపడవు. నేటి అసౌకర్యం రేపు సానుకూల సౌకర్యంగా మారి మన జీవనశైలిని సుసంపన్నం చేయాలి.


దిన చర్యకు మెరుగులు దిద్దుదాం:

దిన చర్యను నిశితంగా పరిశీలిద్దాం. అవసరమైన స్వల్ప మార్పులను చేసుకుందాం. మన కండర, మానసిక ఆరోగ్యానికి వేకువ జామున నిద్ర లేచే ప్రయత్నం చేద్దాం. ఉదయ భానుడి కిరణాలు సోకుతున్న వేళల్లో సైక్లింగ్, వాకింగ్ లేదా స్విమ్మింగ్, జాగింగ్, యోగా, ప్రాణాయామం, లేదా ధ్యానం చేయడానికి సమయం కేటాయిద్దాం. నిన్నటి కన్న నేడు కుటుంబంతో గడిపి సమయాన్ని పెంచుదాం. మన ఆదాయ వ్యయాలను అధ్యయనం చేసి అనవసర వ్యయాలను తగ్గిస్తూ పొదుపుకు పట్టం కడదాం. ప్రతి రోజు సరైన నిద్రకు తగు సమయాన్ని కేటాయిద్దాం. నిద్ర లేమి సమస్య పలు అనారోగ్యాలకు హేతువు అవుతుందని తెలుసుకుందాం. మన ఎదుగుదలకు ఉపకరించే నూతన అభిరుచులను పెంచుకోవడానికి కొత్త వ్యక్తులతో లేదా సృజనశీల సమూహాలతో సంబంధాలను పెంచుకుందాం.

దురలవాట్లకు దూరం జరుగుదాం: పొగ లేదా మద్యం తాగే అలవాటుగా వారు దానిని 2025లో తగ్గించడానికి కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు పరుద్దాం. పీచు పదార్థాలు అధికంగా ఉన్న శాకాహారాలను మన మెనూలో చేర్చుదాం. ఏడాదిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షకు చేసుకునే అలవాటును 2025లోనైనా ప్రారంభిద్దాం. మన ఇంటి లేదా కార్యాలయ లేదా విద్యాలయ ప్రాంగణాల్లో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ మొక్కలను దత్తత తీసుకొని వాటి ఆలనాపాలనా చూసుకుంటూ మానసిక సంతోషాన్ని పెంచుకుందాం. మన ఇంటికి లేదా కార్యాలయానికి చేరుకోవడానికి లిఫ్ట్‌కు బదులు మెట్ల మార్గాలను ఎంచుకొని ఆరోగ్యాలను పదిల పరుచుకుందాం. ఏడాదిలో కనీసం రెండు సార్లు సెలవుల్లో కొత్త ప్రదేశాలను దర్శించడానికి ప్రయాణ ప్రణాళికలు అమలు పరుద్దాం. మనం ప్రేమించే వ్యక్తులతో పాటు మనల్ని ప్రేమించే వ్యక్తులతో గడపడానికి కొంత సమయం కేటాయిద్దాం. రోజు దాదాపు 4 లీటర్ల నీటిని తాగడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి కఠిన నిర్ణయాలను జనవరి 01, 2025 రోజున తీసుకుందాం. నూతన సంవత్సర వేడుకల్లో అత్యుత్సాహంతో పాల్గొనకుండా కొంత సమయాన్ని కేటాయించి 2025లో అమలు పరచవలసిన నూతన జీవనశైలి మార్పుల గూర్చి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుందాం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని రుజువు చేద్దాం.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నా ధ్యేయం

దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
ప్రతి నెలా రూ. 4 వేలు పింఛను ఇచ్చే రాష్ట్రమూ ఒక్క ఏపీనే
గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
నాకు ప్రజలే హైకమాండ్, నేను సమాధానం చెప్పాల్సింది ప్రజలకే
గోదావరి జలాలను బనకచర్లకు తీసుకెళ్లగలిగితే రాష్ట్ర ముఖ చిత్రం మారిపోతుంది
పల్నాడు జిల్లా యలమందల గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు





నరసరావుపేట,: పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు.

లబ్ధిదారులకు ఇంటికెళ్లి పింఛను అందిజేత- స్వయంగా కాఫీ పెట్టిన ముఖ్యమంత్రి

లబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పింఛను అందజేశారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

పేదలకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే:

పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నాము. దేశంలో 64 లక్షల మంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం . సిబ్బంది ఇంటి దగ్గర పెన్షన్ ఇవ్వకుండా ఆఫీస్ లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది.

గాడి తప్పిన పాలనను పట్టాలెక్కిస్తున్నాం:

జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించేశారు. జే ట్యాక్స్ కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీ వైపే చూడలేదు. గాడి తప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం .మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10 శాతం కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి.

# విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లు,వసతి గృహాల్లో సరైన సౌకర్యాలు కల్పించాలి
లేని పక్షంలో ఏబీవీపీ తీవ్రమైన ఉద్యమాలకు రూపకల్పన చేస్తుందని హెచ్చరిక
దిగ్విజయంగా ముగిసిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలు

హైదరాబాద్ డిసెంబర్ 31 సిద్దిపేటలో జరిగిన రాష్ట్ర ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలుదిగ్విజయంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెర్క బాలు మాట్లాడుతూ జిల్లామహాసభలలో భాగంగా మొదటిరోజు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరుడు గౌరవనీయులు విష్ణుదేవ్ వర్మ మరియు అఖిల భారతీయ సంఘటన కార్యదర్శి ఆశిష్ చౌహాన్ జి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి అనేక విషయాలపై ప్రసంగించినట్లు తెలిపారు. 2వ రోజు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై రాష్ట్ర స్థితిగతులు గురుకులాల సమస్యలు సామాజిక సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగింది 3వరోజు శ్రీ జన మంచి గౌరీ శంకర్ యువ పురస్కారాన్ని ప్రకటించడం జరిగింది. ఈ రాష్ట్ర మహాసభలో కార్యక్రమాలను విద్యార్థి నిరుద్యో రైతన్నల సమస్యలను ఉద్దేశించి మాట్లాడారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల్లో పలు తీర్మానాలను ఏబీవీపీ ఆమోదించడం జరిగిందని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఏ విధంగా పరిపాలన సాగించిందో దానికి కొనసాగింపుగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు, గత సంవత్సర కాలం లో రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు కారాగారాల కంటే అధ్వాన్నంగా మారాయి. అనేక మంది విద్యార్థులు పాము కాటు, ఫుడ్ పాయిజన్, అధికారుల వేధింపులతో మరణిస్తున్నారని ఆయన చెప్పారు. కొన్నిచోట్ల వసతి గృహాలు గురుకులాల భవనాలు శిధిలావస్థలో చేరాయి. భవనాలు ఎప్పుడు కూలుతుందో అని విద్యార్థులు భయాందోళనలో బిక్కు బిక్కుమంటూ ఉంటున్నారు,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటిగురుకుల సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయి. గత 12 నెలల్లో ప్రభుత్వ వసతి గృహాల్లో 50 మందికి విద్యార్థులకి పైగా చనిపోయారు. దాదాపు 3000 మంది విద్యార్థులు ఈ 12 నెలల్లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారన్నారు రాష్టంలో గురుకుల సంక్షేమ హాస్టళ్లు చాలావరకు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేక, కొత్తవి నిర్మించక, చెల్లించాల్సిన అద్దె బకాయిలు కోట్లలో ఉన్న ఏడాదికి పైగా అద్దె చెల్లించకపోవడంతో ఖాళీ చేయాలంటూ యజమానులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గురుకుల సంక్షేమ హాస్టల్ బిల్డింగ్ యజమానులు రాష్ట్ర వ్యాప్తంగా తాళాలు వేసిన ఘటనలు చూసామని చెప్పారు, రాష్ట్రంలో గురుకులాలు 1000కి పైగా ఇందులో 3 లక్షల పైన విద్యార్థులు ఉన్నారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల పరిధిలో 2,020 వసతిగృహాలు ఉన్నాయి. అందులో 497 పోస్టుమెట్రిక్, 1,523 ప్రీమెట్రిక్ హాస్టళ్లు. వీటిలో సుమారు 3.30 లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ప్రస్తుతం ఈ హాస్టళ్లలో విద్యార్థుల ప్రవేశాలు కొనసాగుతున్నాయి. ప్రీమెట్రిక్ హాస్టళ్లలో పదోతరగతి పూర్తయిన విద్యార్థులు వెళ్లిపోవడం, కింది తరగతుల్లో కొత్త చేరికలు నమోదవడం జరుగుతోంది.

పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో కూడా చేరికలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం వృత్తి విద్యా కోర్సులైన పాలిటెక్నిక్, ఫార్మసీ, ఇంజనీరింగ్ తదితర ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు అడ్మిషన్లు కొనసాగనున్నాయి. ఇలా వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. వసతుల లేమి మాత్రం సమస్యగా మారిందన్నారు, ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లలో మరియు వసతి గృహాల్లో సరైన సౌకర్యాలు కల్పించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని లేని పక్షంలో అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ తీవ్రమైన ఉద్యమాలకు రూపకల్పన చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మహానగర వాఈఆ కన్వీనర్ కదం.పాండురంగ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతమ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్వేత గౌడ్ పాల్గొన్నారు.

## వాలంటీర్లకు న్యాయం చేయకుంటే పోరాటాలు సంవత్సరంగా మారుస్తాం..

## 2,3,4 తేదీల్లో నిరసనలకు పిలుపునిచ్చిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్

బద్వేలు 2025 నూతన సంవత్సరంలో ఆయినా ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ,వాలంటీర్లకు న్యాయం చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ జీతాలు ఇవ్వాలని లేకుంటే పోరాటాల సంవత్సరం గా మారుస్తాం అని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు లు హెచ్చరించారు.ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్, రాష్ట్ర (అన్ లైన్) సమావేశం మంగళవారం స్థానిక హనుమాన్ పేట దాసరి భవన్ లో వారు మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా వాలంటీర్లు కు 10 వేలు గౌరవ వేతనం ఇస్తానని చెప్పి అధికారం లోకి వచ్చిన సుదీర్ఘ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు. నేడు యూటర్న్ తీసుకోవడం సరికాదని ఎన్నికల సమయంలో ఇచ్చినా హామి మేరకు వాలంటీర్ లకు న్యాయం చేయాలని, బకాయి పడ్డ జీతాలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని రెండవ తేదీన జరుగుతున్న క్యాబినెట్ లో వాలంటీర్లు కు న్యాయం చేస్తూ నిర్ణయం తీసుకోవాలని కోరుతూ రెండు మూడు నాలుగు తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలు పిలుపు నిచ్చారు.

## ఎల్ఎండి నుంచి సాగు నీరు విడుదల

కరీంనగర్ ఎల్ఎండి నుంచి దిగువ ఆయకట్టుకు కాకతీయ కెనాల్ ద్వారా నీటిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విడుదల చేసారు. వారబందీ పద్దతిలో ఏడు లక్షల ఆయకట్టుకు నీటి విడుదల చేసారు. స్టేజ్ వన్ కి 8రోజుల, స్టేజ్ 2 కి 7రోజుల నీటి విడుదల అవుతుంది. స్టేజ్ 2 కి మొదటి దఫా నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 2025 మార్చి 31 వరకు మాత్రమే నీటిని విడుదల చేయనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు.

# వైవిధ్య భరిత భారతంలో నూతన సంవత్సర వేడుకలు

భిన్నత్వంలో ఏకత్వం సువిశాల సుందర భారత జన నందన వనం. ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు వేరైనా నా భరతమాత కంఠాన చేరిన పలు పుష్పాలు ఏరి కూర్చిన అలంకరించిన సుగంధ మాల. ఇక్కడి వైవిధ్యత స్వదేశీయులకు గర్వకారణం, విదేశీయులకు ఈర్ష్యాజనకం. ఆధునిక పాశ్చాత్య సమాజం ప్రతి ఏట ఘనంగా జరుపుకునే 2025 నూతన సంవత్సర వేడుకలు నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారంలోకి రావడం, భారతీయులు కూడా ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించుకోవడం చూస్తున్నాం. 1582లో రోమన్ క్యాథలిక్ చర్చ్ 'పోప్ గ్రిగోరీ' స్థాపించిన గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏట 31 డిసెంబర్, 01 జనవరి రోజుల్లో గడిచిన 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, రానున్న 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం తెలుపుతూ వయోభేదం లేకుండా పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. నూతన సంవత్సర దినం రోజు ప్రభుత్వ సెలవు కానప్పటికీ ఇండియాలో ఆపాలగోపాలం 31 డిసెంబర్ రాత్రి నుంచి 01 జనవరి వరకు ఉత్సవాలు, పార్టీలు, సినిమాలు చూడడం, టివీ కార్యక్రమాలను తిలకించడం, కేకులు కట్ చేయడం, రెస్టరెంట్లు/రిసార్టుల్లో గడపడం, నూతన వస్త్రాలు ధరించడం, దేవాలయాలు/చర్చిలకు వెళ్లడం, నూతన సంవత్సర వేళ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకోవడం లాంటివి సర్వసాధారణంగా జరుగుతుంటాయి.

సువిశాల భారతంలో వివిధ వైవిధ్యభరిత నూతన సంతవత్సర వేడుకలు:

భారత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు, సాంప్రదాయాలు, భాషల 1.42 బిలియన్ల జనులు చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సంవత్సర పండుగలను పంటలు కోసే సీజన్‌లో నిర్వహించుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తున్నది. తెలుగు, కన్నడ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను "ఉగాది పండుగ" రూపంలో జరుపుకుంటున్నారు. అదే విధంగా పంజాబీలు "బైసాకీ పండుగ"ను, గుజరాతీలు "బెస్తు వరస్ పండుగ"ను, బీహార్/ఝార?ండ్‌లో "జూడె శీతల్"ను, ఈశాన్య రాష్ట్రాలు "బోహగ్ బిహూ పండుగ"ను, మహారాష్ట్రలో "గుడి పడ్వా పండుగ"ను, సింధీలు "చెట్టీ ఛాంద్? పండుగ"ను, కాశ్మీరీ హిందువులు "నవ తేజ్ పండుగ"ను, పార్సీలు "జెమ్షేడీ నవ్రోజి పండుగ"ను, కేరళలో "విషు పండుగ"ను, తమిళనాడులో "పుతండు పండుగ"ను, ఒడిసాలో "పాన సంక్రాంతి పండుగ"ను, అస్సాంలో "బోహగ్ బిహూ పండుగ"ను, ముస్లిమ్‌లు హిజ్రీ క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సంవత్సర పండుగలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ కొత్త సంవత్సర వేడుకలతో పాటు 'గ్రిగోరియన్ క్యాలెండర్' ప్రకారం 01 జనవరి రోజున కూడా "న్యూ ఇయర్ డే" వేడుకలను ఘనంగా జరుపుకోవడం విశేషం.

2024 సింహావలోకనం - 2025లో చేపట్టవలసిన సత్కార్యాల తీర్మానాలు చేసుకుందాం:

భారత దేశవ్యాప్తంగా గ్రామాల నుండి మహానగరాల వరకు నూతన సంవత్సర వేడుకలను 31 రాత్రి నుంచి 01 జనవరి వరకు నిర్వహించుకోవడం, ఏటేటా ఈ సంస్కృతి పెరిగి పోవడం, పలు సందర్భాల్లో పరిధిలో దాటడం గమనిస్తున్నాం. మనకే స్వంతమైన నూతన సంవత్సర వేడుకల నిర్వహణను నిర్లక్ష్యం చేయకుండా వాటిని ఘనంగా జరుపుకుంటూనే 01 జనవరి "న్యూ ఇయర్ వేడుక"లను కూడా జరుపుకుందాం. 2024లో మనం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ, 2024 వైఫల్యాల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ, 2025లో మనం చేపట్టవలసిన కార్యాలను నిర్ణయించుకొని, సాఫల్య సిద్ధికి సకల శక్తియుక్తులను ఒడ్డి ప్రతి ఏటా ఆశించిన స్థాయిలో ముందడుగు వేద్దాం, మనం ఎదుగుతూ మన దేశాభివృద్ధికి ఊతం ఇద్దాం.

పెరుగుతన్న పాశ్చాత్య వింత పోకడలు:

"పొరుగింటి పుల్ల కూర రుచి"గానే ఉంటుందని, "ఘర్‌కా మర్గీ దాల్ కీ బరాబర్" అవుతున్నదని గమనించి మన సంస్కృతులను కాపాడుకుంటూనే ఇతరుల వేడుకల్లో సహితం పాల్గొందాం. మన మహానగరాలు ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాదు లాంటి నగరాల వీధులు 31 డిసెంబర్ రాత్రి యువతతో నిండి పోవడం, బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకోవడం, పిచ్చి ముదిరి అతిగా ఆల్కహాల్ సేవించి వాహనాలు నడపడం లేదా నడి వీధుల్లో వికారమైన నృత్యాలు చేయడం, పబ్బుల్లో గబ్బు పనులు చేయడం లాంటి విపరీతాలను చూస్తున్నాం.

పర్వదినాలు, వేడుకలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులు అసహ్యించుకునే దుస్థితిలోకి జారవద్దని గమనిద్దాం. మన ప్రవర్తన మన వారినే ఇబ్బంది పెట్టే విధం ఉండకూడదని గమనిద్దాం.

# బుడ్డా వెంగళరెడ్డి వర్ధంతి

కర్నూలు జిల్లా కోవెలకుంట్ల తాలూకాలోని ఉయ్యాలవాడ గ్రామం ఇరువురు విశిష్ట వ్యక్తులకు జన్మ స్థలంగా నిలిచింది. బ్రిటిషు వారి నెదిరించి 1846లో ఉరికంబ మెక్కిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ఒకరైతే, 1900 సంవత్సరంలో తుది శ్వాస వరకూ మూర్తీభవించిన దాతృత్వంగా పేరొందిన బుడ్డా వెంగళరెడ్డి మరొకరు. ఉయ్యాల వాడ నరసింహారెడ్డి బ్రిటీష్ వారితో పోరాడి పేరు తెచ్చుకుంటే, ప్రభు త్వంతో సఖ్యతగా మెలుగుతూనే ప్రజలకు సేవ చేశాడు అదే ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బుడ్డా వెంగళరెడ్డి. తన దాతృ త్వంలో అప్పటి బ్రిటీష్ రాణి క్వీన్ విక్టోరియానే ఆకట్టుకున్న వ్యక్తి బుడ్డా వెంగళరెడ్డి.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని 'రేనాడు సూర్యుడు' అంటారు. బుడ్డ వెంగళ రెడ్డిని 'రేనాటి చంద్రుడు' అంటారు. సిపాయీల తిరుగుబాటుకు ముందే తెల్ల దొరల తలలు తెగిన అరివీర భయం కరుడు నరసింహారెడ్డి అయితే ఎముకలేని చేయి కలిగి అభినవ దానకర్ణుడు అని పేరెన్నిక గన్నారు వెంగళ రెడ్డి. బుడ్డా వెంగళరెడ్డి (జనవరి 1, 1840 - డిసెంబరు 31, 1900) కర్నూలు జిల్లా, ఉయ్యాలవాడ గ్రామంలో సంపన్న రైతు కుటుం బంలో నల్లపురెడ్డి, వెంకటమ్మ దంపతులను జన్మించారు. పెద్దగా చదవక పోయినా తల్లినుండి దానగుణాన్ని, దాని గొప్పదనాన్ని గ్రహించారు. సంతానం కలుగ నందున తన తమ్ముని కుమారుని దత్తత తీసుకున్నారు. బాల్యం నుండే దానగుణం ఆయన వెంట నడిచింది. ఆపన్నులకు ఆసరా అందించడమే ఆయనకు నిత్య కృత్యంగా మారింది.

కరవు బారిన పడిన పేదలకు తన ఆపన్న హస్తం చాచి కడుపు నిండా అన్నం పెట్టి కలియుగ దానకర్ణుడని పేరుపొందిన బుడ్డా వెంగళరెడ్డి. తనకు ఉన్నాదంతా దానం చేసిన మహానుభావుని దాతృత్వానికి పరాయి పాలకులు సైతం ఆశ్చర్య పోయారు. అందుకే విక్టోరియా మహారాణి ఆయన సేవలను గుర్తించి బంగారు పతకాన్ని బహుమానంగా ఇచ్చింది.

బుడ్డ వెంగళరెడ్డి (1840 - 1900) 1866 కాలంలో సంభవించిన డొక్కల కరువు కాలంలో తన ఆస్తినంతా ధారపోసి ఎంతోమంది ప్రాణాల్ని కాపాడిన మహా దాత. పలు ప్రాంతాల నుండి తండోప తండాలుగా ఉయ్యాలవాడ చేరి రెడ్డిని ఆశ్రయించారు. వారి దీన స్థితిని అర్ధంచేసుకున్న రెడ్డి ఇంట్లో ఉన్న ఆరు పుట్ల ధాన్యాన్ని గంజి కాయించి వేలాది కుటుంబాల ఆకలి తీర్చారు. పూటకు ఎనిమిది వేలకు తక్కువ కాకుండా ఈ కరవు కాలంలో బుడ్డ వెంగళరెడ్డి కరవు పీడితులైన ప్రజలకు మూడు నెలల పాటూ అన్న వస్త్రాలు ఇచ్చి కన్న తండ్రి లాగా కాపాడాడు. రాయల సీమలో పుట్టిన అపర దానకర్ణుడు వెంగళరెడ్డి. వంటమనిషి గంగన్న ఆకాలంలో చేసిన సేవలకు మెచ్చిన రెడ్డి అతనికొక బంగారు కడియం తొడిగి సత్కరించారు. అనంతర కాలంలో స్వగ్రామంలో పాఠశాలను నెలకొల్పి విద్యాదానం చేశారు.

రెడ్డి సేవలను గుర్తించి విక్టోరియా బంగారు పతకాన్ని బహూక రించింది. ఢిల్లీలో 1877 జనవరి 1వ తేదీన జరిగిన సన్మాన సభలో బంగారు పతక బహూకరణ జరిగింది. ఆ బంగారు పతకముపై క్రింది విధంగా చెక్కబడింది. "1866వ సంవత్సరంలో సంభవిం చిన క్షామకాలమందు, నిరాధా రంగా నుండిన, తన స్వదేశస్థుల పట్ల జరిపించిన ఉత్కృష్ట ఔదార్యం నకు హర్ మైజెస్టి రాణిగారి వల్ల చేయబడిన శ్రేష్టమైన గణ్యతకు ఆనవాలుగా బుడ్డా వెంగళరెడ్డి గారికి బహుమాన మివ్వబడినది." ప్రభుత్వం ఈయన్ను ప్రొవిన్సియల్ జ్యూరీ యొక్క సభ్యునిగానూ, మద్రాసు గవర్నరు కౌన్సిల్ గౌరవ సభ్యుని గానూ చేసింది. ఆయన చేసిన దానాలు అపూ ర్వాలు, అసమానాలు, నిత్య జ్ఞాపకాలు. రెడ్డి ప్రతి సంవత్సరం శివరాత్రి నాడు స్వగ్రామంలోని అగస్తేశ్వర దేవాలయంలో ఉత్సవాలు జరిపి, పండితులను సత్కరించి, అన్న దానాలు చేసేవారు.

మహాదాతగా పేరుగాంచిన వెంగళ రెడ్డి 1900 డిసెంబరు 31న ఈ లోకాన్ని వదిలి వెళ్ళినా, ఆయన కీర్తి ఆచంద్రతారార్కంగా నిలుస్తుంది. ఆయనను జ్ఞాపకం చేసుకుంటూ ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలు వివిధ జానపద కళలలో ఆయన గొప్పతనాన్ని కీర్తిస్తుం టారు. వెంగళరెడ్డి దాతృ త్వమూ కావ్యవస్తువు అయ్యింది. జాన పదులు వెంగళరెడ్డి మీద పాటలు కట్టి పాడుకున్నారు. కవులు, రచయి తలు కావ్యాలు, నవలలు, నాట కాలు, బుర్రకథలు రచిం చారు. ఎందరో పరిశోధనలు చేశారు. బుడ్డా వెంగళరెడ్డి దాన గుణం , గొప్పతనం గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# ఆధునిక భారతదేశానికి రూపశిల్పి మీనన్

ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాలల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు వారి రాజ్యాంగ సలహాదారుగా సేవలందించిన ప్రతిభా శాలి, సమర్థ అధికారి ఆయన. స్వతంత్ర భారత దేశంలో, అధికార బదిలీల కీలక పాత్ర ధారిగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల శాఖ కార్యదర్శిగా, తరువాత ఒడిశా గవర్నర్‌గా పని చేశాడు. దేశం లోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన ఆయన అసమాన ప్రతిభతో అత్యున్నత స్థాయి భారతీయ అధికారిగా ఎదిగాడు. ఆయనే ఆధునిక భారతదేశానికి రూపశిల్పి వి. పి. మీనన్.వప్పల పంగుణ్ణి మీనన్ (1893 సెప్టెంబరు 30 - 1965 డిసెంబరు 31) భారతీయ సివిల్ సర్వీసెస్ అధికారి. ఆయన భారత దేశపు చిట్ట చివరి లిన్లిత్‌గో, వేవెల్, మౌంట్ బాటన్ అనే చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు రాజ్యాంగ సలహాదారు అయ్యాడు. రాజ్యాంగ సలహాదారుగా, రాజకీయ సంస్కర ణల కమిషనర్ గానూ పని చేశాడు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి బ్రిటీష్ ఇండియాకు స్వతంత్రం రావడంలో అత్యంత కీలకమైన అధికార బదిలీలోని భారత విభజన, భారత స్వాతంత్ర్య చట్టం, భారతదేశ ఏకీకరణ, భారత రాజ్యాంగ రచన వంటి అంశాల్లో బ్రిటీష్ ప్రభు త్వానికి, కొత్తగా ఏర్పడిన భారత ప్రభుత్వానికి సహకరిస్తూ కీలక బాధ్యతలు నిర్వర్తించాడు.బ్రిటీష్, భారతీయ అధికారులచే విశ్వసించ బడిన మీనన్ ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చాడు. ఒట్టప్పలంలోని పనమన్న వద్ద 1893 సెప్టెంబరు 30న జన్మించాడు. 13 సంవత్స రాల వయస్సులో, నిర్మాణ కార్మికుడిగా, బొగ్గు గని కార్మికు డిగా, ఫ్యాక్టరీలో వరుసగా పని చేయడానికి పాఠశాలను విడిచి పెట్టాడు. 8వ తరగతి వరకు మాత్రమే చదివిన మీనన్, రెండు వేళ్లతో టైప్ చేయడం నేర్చిన తరువాత, 1929లో సిమ్లాలో భారత పరిపాలనలో హెూం శాఖలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరాడు.1947 నాటికి, మీనన్ వైస్రాయ్ సిబ్బందిలో అత్యంత సీనియర్ పోస్టుకు ఎదిగాడు, మౌంట్ బాటన్ విశ్వాసాన్ని, ప్రేమను పొందాడు.స్వాతంత్ర్యానికి ముందు భారత గవర్నర్ జనరల్‌కు రాజ్యాంగ సలహాదారుగా మారారు. అంతకు ముందు, బ్రిటిష్ వలస రాజ్యాల సంస్కరణ కార్యాలయంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహిం చాడు. 1942-47 మధ్య సంస్కర ణల కమిషనర్‌గా పనిచేశాడు. 1946లో బ్రిటిష్ వైస్రాయ్‌కు రాజ కీయ సంస్కరణల కమిషనర్‌గా నియమితు డయ్యాడు.1947-51 సంవత్స రాలలో రాష్ట్ర మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా నియమించ బడ్డాడు. మౌంట్ బాటన్ ప్రణాళి కకు ప్రత్యామ్నాయంగా దేశ విభజ నకు సంబంధించి ఆయన రూపొం దించిన ముసాయిదా, ముఖ్యంగా ముగ్గురు ప్రముఖులు...నెహ్రూ, పటేల్, మౌంట్ బాటన్ల ఏకకాల ఆమోదం పొందింది. భారత బ్రిటిష్ ప్రభుత్వానికి రాజ్యాంగ సలహా దారుగా, స్వాతంత్ర్యం అనంతరం, అధికార మార్పిడి, రాష్ట్రం యొక్క రాజ్యాంగ విషయాలు, ప్రధానంగా సార్వ భౌమాధికారం, పాలన, ఫెడరల్ యూనియన్, యూనిట్ల మధ్య అధికార పంపిణీకి సంబంధించిన విధానాలపై మీనన్ చేసిన కృషి అనన్య సామాన్యం. భారత దేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిన ప్రసిద్ధ ప్రణాళికను సిద్ధం చేసింది మీనన్. తన పుస్తకం 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా'లో, ప్రత్యామ్నాయ ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయడానికి తనకు రెండు లేదా మూడు గంటలు మాత్రమే సమయం ఎలా పట్టిందో గ్రంథస్థం చేశాడు. ఆయన ప్రణాళికను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహమ్మద్ అలీ జిన్నా అంగీక రించారు.మీనన్ సర్దార్ పటేల్‌తో కలిసి 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను యూనియన్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంపై పనిచేశాడు. ఈ విషయంలో వాస్తవంగా పటేల్ కన్నా మీనన్ చేసిన కృషియే ఎక్కువ. మంత్రిత్వ శాఖ మరియు వివిధ భారతీయ రాచరిక పాలనల మధ్య మంచి సంబంధాన్ని పెంపొందించ డానికి దౌత్యాన్ని ఉపయోగించాడు. పటేల్ రాయబారిగా వ్యవహరించాడు. భావి భారత స్వతంత్ర దేశానికి ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించడానికి అయిష్టంగా ఉన్న రాజులు, పాలకులతో ఒప్పందాలు కుదుర్చు కున్నాడు. మీనన్ తన రచనలైన రెండు సంపుటాలలో స్వతంత్ర్య భారతదేశం, పాకిస్తాన్ రెండు సార్వభౌమ రాజ్యాల ఆవిర్భావానికి దారితీసిన సంఘటనల చారిత్రక నేపథ్యం వివరించారు. 500 పైగా రాచరిక రాష్ట్రాలను స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయ డంలో ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు సహాయం చేసిన ఘనత వహించిన మీనన్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. ఆయన స్థాపించిన విపి మీనన్ అవార్డు మాత్రమే గుర్తుగా ఉంది. బ్రిటీష్ మరియు స్వతంత్ర భారత దేశ సమర్థ అధికారి, డిసెంబర్ 31, 1965న 72 సంవత్సరాల వయస్సులో బెంగళూరులోని కంటోన్మెంట్‌లోని కుక్ టౌన్‌లో మరణించాడు.

## పుష్యమాస విశిష్టత

జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము ఆ మాసంలో పౌర్ణిమ రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయ బడుతుంది. చైత్ర పౌర్ణిమ రోజున చంద్ర సంచారం చిత్తా నక్షత్రమున అవుతుంది కనుక ఆ మాసానికి చైత్ర మాసమని, విశాఖ నక్షత్రమందు సంచరించుట వలన వైశాఖ మాసమని, ఇలా పన్నెండు మాసాల పౌర్ణములలో చంద్రుని సంచారం ఆధారంగా పేర్లను పూర్వీకులు నిర్ణయించారు. చంద్రుడు పూర్ణిమ రోజున పుష్యమి నక్షత్రములో సంచరించే మాసం పుష్యమాసం. "పుష్య అంటే పోషణ శక్తి కలిగినది" అని అర్థం.

ముహూర్తాలు లేని నెలలను శూన్య మాసాలంటారు. మీన మాసంతో కూడిన చైత్రమాసం, మిధున మాసంతో కూడిన ఆషాడ మాసం, కన్యా మాసంతో కూడిన భాద్రపద మాసం, ధనుర్మాసంతో కూడిన పుష్య మాసాలను శూన్య మాసాలంటారు. పుష్యం శీతకాలంలో వస్తుంది. శూన్యమాసమై, గృహ ప్రవేశాలు, శంకు స్థాపనలు, వివాహాది శుభ శోభనాలకు వీలు లేకున్నా, జపతప ధ్యానాదులకు, పితృ దేవతలను పూజించడానికి ఉద్దిష్టమైన మాసమిది. శ్రావణ పౌర్ణమి నుండి పుష్య పౌర్ణమి వరకు వేదాధ్యయయానికి, మంత్రాలు నేర్వడానికి పూర్వకాలం నుండి అనువైన సమయంగా చెప్పబడింది.

పంటలు చేతికొచ్చే సమయం కూడా పుష్య మాసమే. కొత్త బియ్యం, కొత్త బెల్లం, నువ్వులు రైతుల చేతికి వస్తాయి. పుష్య మాసంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. నువ్వులు బెల్లంతో చేసిన వంటకాలు శరీరం ఉష్ణోగ్రత పెంచి చలి ప్రభావం నుంచి రక్షిస్తాయి. ధాన్య లక్ష్మీతో పాటు ధనలక్ష్మీ రైతుల చెంత చేరుతుంది.

రైతులకు పంట చేతికి అందే కాలం కనుక ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి రూపేణ విష్ణుమూర్తి సమేత మహా లక్ష్మిని పూజించడం సనాతన సాంప్రదాయాచరణగా ఉంది.

పుష్యమాసం శనీశ్వరుడికి పరమ ప్రీతికరం. ఎందుకంటే ఆయన జన్మనక్షత్రం పుష్యమి. ఈ నెలంతా శనైశ్చరుణ్ని పూజించే వారిపట్ల శని ప్రసన్నుడై శుభాలు కలిగిస్తాడని పురాణాలు తెలుపు తున్నాయి. అంతే గాక గరుడ పురాణంలో నాభిస్థానం శని స్థానం అని చెప్పబడింది. పుష్య మాసాధిపతియైన శని మరియు నక్షత్రాధిపతియైన గురువును పూజించడం వల్ల విశేష ఫలితాలు వస్తాయని విశ్వాసం. పుష్య అమావాస్య దినాన "శనికి తైలాభిషేకం" నిర్వహించడం ద్వారా శనిబాధ నివృత్తి కలుగుతుంది. వస్త్ర, తిల, అన్నదానాల వల్ల కూడా శని దోషాలు తొలగిపోయి శుభ ఫలితాలు సిద్ధిస్తాయి. ఏలిననాటి శనితో బాధపడేవారు ఈ మాసంలో రోజూ ఉదయానే శుచిగా స్నానం చేసి శనీశ్వరుణ్ణి భక్తితో ప్రార్థిస్తారు. పౌర్ణమి నాడు శనికి తైలాభిషేకం జరిపించి నవ్వులు దానమిస్తారు. ఆయనకు ఇష్టమైన నువ్వులు, బెల్లం ఆహారంలో భాగం చేసుకుంటారు. శాస్త్రీయ కోణం చుస్తే ఈ రెండూ పదార్థాలు శరీరంలో వేడిని పెంచి చలి నుంచి రక్షిస్తాయి.

పుష్య పౌర్ణమి స్నానాలు సకల శ్రేయోదాయకాలు. ఉత్తరాయణ పుణ్య కాలం, తెలుగు వారి పెద్ద పండుగ "సంక్రాంతి" వచ్చేదీ ఈ మాసంలోనే. సూర్యుడు ధనురాశి నుండి మకరరాశిలో ప్రవేశించేదే మకర సంక్రాంతి. ఉత్తరాయణ కాలంలో తిల ధేను ధానాలు, తిల తైలాదులతో శివాలయాలలో దీప దానం, శివారాధనం, శివుని ఘృతముచే అభిషేకించడం మహా ఫలం. నల్ల నువ్వులచే అభ్యంగన స్నానం, తిల హెూమం, తిల భక్ష్యం, తెల్ల నువ్వులచే దేవ తర్పణం, నల్ల నువ్వులచే పితృ తర్పణం చేయాలని ధర్మసింధు వివరిస్తున్నది.

పౌర్ణమి తిథియందు పుష్యమి నక్షత్రంతో చంద్రుని కలయిక "పౌషీ పౌర్ణమి". గ్రహాధిపతి సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడం చేత "మకర సంక్రమణ" అవుతుంది. ఉత్తరాయణంలో సూర్యదేవ, సూర్య కిరణ ఆరాధన చేస్తారు. పంచాయతన పూజా విధానంలో గణపతిని భాద్రపద మాసంలో, అంబికా అమ్మవారిని ఆశ్వీయుజ మాసంలో, శివుని కార్తీక మాసంలో, విష్ణువుని మార్గశిర మాసంలో, సూర్య నారాయణుడిని పుష్య మాసంలో విశేషంగా కొలుస్తారు. ఈ పుణ్య కాలాన సూర్యోదయం నుండి ఐదు ఘడియలు (రెండు గంటలు) వరకు విశిష్ట తేజస్సును ప్రసరింపచేసే సూర్య కిరణాలు జీవ చైతన్యాన్ని ఊర్ధ్వ ముఖంగా ప్రసరింప చేయుటకు తోడ్పడతాయి. మానవ శరీరంలోని వెన్నెముక యందలి "విశుద్ధి చక్రము", కంఠ స్థానమునందున్న "షోడశ దళ పద్మము"నకు, హృదయ స్థాన మందున్న "అనాహత చక్ర ము"నకు మధ్యన ప్రకాశించే "ప్రజా కేంద్రము"... "మకర రాశిని" సూచిస్తుంది. ఇది మహా విష్ణువు నివాస స్థానం. అనాహత చక్రానికి నారాయణుడు అధిదేవత, అందువల్ల పుష్య పూర్ణిమ నాడు "ఓం నమో భగవతే వాసుదేవాయ" అని ఉపాసించుట చేత సిద్ధిత్వం కలుగుతుంది. మనుస్మృతి, గోభిల మునిచే విరచితమైన ధర్మస్మృతి ప్రకారం శ్రావణ పౌర్ణమి నుండి పుష్య పౌర్ణమి వరకు అభ్యసించిన వేద మంత్రాధ్యయనానికి ముగింపు పలికి, ఇతర విద్యలను మళ్ళీ శ్రావణం వచ్చే వరకు అభ్యసించే వారు. పుష్య పూర్ణిమ నాడు వేద మంత్ర ఉత్సర్జనము విధిగా చేసే ఆచారం ఉండేది. తమిళ నాట పుష్య పూర్ణిమను "పూసమ్" అంటారు. తైపూసమ్ ఉత్సవాన్ని జరుపు కుంటారు. తంజావూరు నందు ఉత్సవాన్ని వైభవంగా ఆచరిస్తారు. కుజ దోషము కాలసర్ప దోషము, సర్పదోషము, వివాహ అలస్యము, నిస్సంతానత్వం మున్నగు వాటికి స్త్రీ పురుషులు శ్రీ సుబ్రహ్మణ్య, అంగారక గ్రహారాధనలు సత్ఫలితాలను అందిస్తాయి.

పుష్యమాసం తొలి అర్ధభాగంలో విష్ణుమూర్తిని పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. పుష్య శుక్ల విదియ నుంచి పంచమి వరకు శ్రీ హరిని తులసీ దళాలతో, సోమవారాల్లో శివుడిని మారేడు దళాలతోనూ, ఆదివారాల్లో సూర్యుణ్ణి జిల్లేడు పూలతోనూ అర్చించాలి.

శుక్ల పక్షంలో వచ్చే అష్టమిరోజు పితృదేవతలను ఆరాధిస్తారు. ఈ మాసంలో శుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి అంటారు. ఈ రోజున ఏకాదశి వ్రతం ఆచరిస్తే పుత్ర సంతానం కలుగుతుందని విశ్వాసం.

పుష్యమాసంలో వచ్చే పెద్ద పండుగ సంక్రాంతి. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే దినమే మకర సంక్రాంతి.సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగ చేస్తారు. ఈ రోజు ధాన్యరాశులనూ వ్యవసాయంలో సహకరించే పశువులనూ లక్ష్మీ స్వరూపంగా భావించి పూజిస్తారు. పుష్య బహుళ ఏకాదశిని విమలైకాదశి, సఫలైకాదశి, షట్తిలైకాదశి, కల్యాణైకాదశి అని పిలుస్తారు.మాసంలో ఆఖరు రోజైన అమావాస్యను చొల్లంగి అమావాస్య అంటారు. ఈ రోజు నది స్నానాదులు చేసుకుని దైవదర్శనం చేసుకుంటే శుభాలు కలుగుతాయి.










# మళ్లా సేమ్ ఫీడ్ బ్యాక్...

విజయవాడ, డిసెంబర్ 31, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్నది ఫీడ్ బ్యాక్ ను తెప్పించుకోవడం తొలి నుంచి అలవాటు. 1995లో ఆయన తొలిసారి ముఖ్యమంత్రి అయిన సమయంలో ఈ ఫీడ్ బ్యాక్ ను పార్టీ కార్యకర్తల నుంచి కాకుండా ఐఏఎస్ అధికారుల నుంచి తెప్పించుకునేవారు. దీంతో పాటు ఇంటలిజెన్స్ నివేదికలు ఎలాగూ వచ్చేవి. తన గురించి,తన ప్రభుత్వ పాలన గురించి జనం ఏమనుకుంటున్నారో తెలుసుకోవడానికి ఆయన చేసిన ప్రయత్నమిది. ఒరకంగా ఇలా తెలుసుకోవాలనుకోవడం మంచిదే. ఎందుకంటే జనాభిప్రాయాన్ని బట్టి ఏ రాజకీయ పార్టీ మనుగడ అయినా కొనసాగుతంది. అందుకే ఫీడ్ బ్యాక్ అనేది అత్యంత ముఖ్యమైన విషయం. ఒకరకంగా ఫీడ్ బ్యాక్ తీసుకోవడమనేది చంద్రబాబు నుంచే మొదలు అనుకోవాలి. అయితే ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో జనం మనసులో ఉన్న మాటలను సరిగా చంద్రబాబుకు చేరవేసేవారు కారు. దీంతో వచ్చే ఫీడ్ బ్యాక్ లో నిజాలు కేవలం ముప్పయి శాతం మాత్రమే ఉండేవన్నది కాదనలేని వాస్తవం. ఎందుకంటే తమ లోపాలు బయటపడతాయని జనం వాయిస్ ను చంద్రబాబుకు ఐఏఎస్ లు చేర్చరు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది. ఇటు ఐఏఎస్ లను, ఐపీఎస్ లను ఏ నేతా నమ్మకోవడం లేదు. అందులో చంద్రబాబు కూడా ఒకరు. అలాగే పార్టీ కార్యకర్తలను కూడా విశ్వసించడం లేదు. కానీ అందుకోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసుకుంటున్నారు. నిధులు గుమ్మరించి మరీ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై జనం నాడిని తెలుసుకుంటారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఐ ప్యాక్ టీంతో నివేదికలు తెప్పించుకునే వారు. కానీ మొన్నటి ఎన్నికలలో దారుణంగా ఓటమిపాలయ్యారు.ప్పుడు చంద్రబాబు కూడా రాబిన్ శర్మ నేతృత్వంలో ఒక బృందానికి ఈ బాధ్యతలను అప్పగించినట్లు సమాచారం. పాలనలో సమస్యలు, పథకాల అమలులో లోటుపాట్లు, వాటికి పరిష్కారాలపై అధ్యయనం చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతోందో నేరుగా ముఖ్యమంత్రికి నివేదించడం ఈ బృందం చేసే ముఖ్యమైన పని. ఈ బృందానికి 'చీఫ్ మినిస్టర్ ఫెలోస్' అని పేరు పెట్టారని తెలిసింది. దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన ప్రతిభావంతులను ఈ టీం కోసం ఎంపిక చేయనున్నారు. వీరికి ఆకర్షణీయమైన జీతభత్యాలు ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం ఒక్కొక్కరికి ఒక్కో జిల్లా బాధ్యతలు కేటాయించనున్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి వీరంతా జిల్లాలకు వెళ్లి జనం నాడిని తెలుసుకోనున్నారు. నేరుగా సీఎం కార్యాలయానికి నివేదికల రూపంలో అందచేయనున్నారని చెబుతున్నారు రాబిన్ శర్మ మొన్నటి ఎన్నికల్లో ఎన్నికల వ్యూహకర్తగా టీడీపీకి పనిచేశారు. ఆ టీం సేవలనే చీఫ్ మినిస్టర్ ఫెలోస్ లో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఖచ్చితమైన సమాచారాన్నినిర్మొహమాటంగా అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ టీంను ఏర్పాటు చేసుకున్నారు. ఉచితఇసుక, మద్యం పాలసీ, సూపర్ సిక్స్ హామీలు, ఉచిత గ్యాస్ వంటి పథకాలతో పాటు కూటమి పార్టీల కలయికపై కూడా జనం అభిప్రాయాలను ఎప్పటికప్పుడు ఈ టీం సేకరించి సీఎంవోకు అందచేయనుంది. అందులో ఏమైనా లోటు పాట్లు ఉంటే వెంటనే సరిదిద్దుకోవడానికి వీలవుతుందని చంద్రబాబు కొంత ఆర్థికభారమైనా మరోసారి గెలుపుకోసం ఈ టీంను ఏర్పాటు చేసుకన్నారని చెబుతున్నారు. చూద్దాం.. మరి రాబిన్ శర్మ ఈసారి ఎలాంటి ఫలితాలను చంద్రబాబుకు చెంతకు చేరవేస్తారనేది? అయితే చంద్రబాబుకు ఖచ్చితమైన సమాచారం వస్తుందా? రాదా? అన్నది కూడా తేలాల్సి ఉంది. ఎందుకంటే భాషతో సంబంధం లేకుండా, ఉన్నత విద్యచదువుకున్న వారికి గ్రామీణ ప్రాంతాల ప్రజలు సరైన ఫీడ్ బ్యాక్ ఇస్తారా? అన్నది కూడా అనుమానమే.

## మళ్లీ మహాప్రస్థానం అంబులెన్స్

విజయవాడ, డిసెంబర్ 31,ఏపీలో ఆ కష్టాలకు ఇక చెల్లు. మనిషి మరణంలోనూ, తప్పని తిప్పలు కోకొల్లలు. మృతదేహాలను బైక్ పై, ఎద్దుల బండిపై, లేకుంటే ఒక్కరే ఎత్తుకొని తీసుకుపోయిన సంధర్భాలు ఎన్నో ఎన్నెన్నో మనకు కనిపిస్తాయి. ఆ కష్టాలకు చెక్ పెట్టేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో మృతువు సమయంలోనూ, ఆర్థిక భారం మోయలేని కుటుంబాలకు ఊపిరి అందినట్లే.వైద్యశాలలో ఎవరైనా మరణిస్తే, ఆ మృతదేహాన్ని ఇంటికి తరలించాలంటే జేబులో డబ్బులు ఉండాలి. అంతేకాదు మృతదేహం అనగానే, భారీ మొత్తం చెల్లించుకోవాలి. ఇక పేద కుటుంబీకులైతే, ఆ బాధ వర్ణనాతీతం. ఓ వైపు కుటుంబంలోని వ్యక్తి మృతి, మరోవైపు చేతిలో చిల్లిగవ్వ లేక ఎందరో కన్నీరు కార్చిన ఘటనలు కూడా ఉన్నాయి. కొందరు స్వయంగా మోసుకెళ్లిన ఘటనలు ఉండగా, మరికొందరు బైక్స్ పై, సైకిళ్లపై కూడా మృతదేహాలను తీసుకెళ్లిన రోజులు ఉన్నాయి. ఈ కష్టాలను గుర్తించిన ప్రభుత్వం మరోమారు మహా ప్రస్థానం అంబులెన్స్ లను ప్రవేశపెట్టింది.2014-19 టీడీపీ పరిపాలన కాలంలో మహా ప్రస్థానం అంబులెన్స్ పథకానికి శ్రీకారం చుట్టారు. ఆ తరువాత అనివార్య కారణాల వల్ల పథకం అమలు కాలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం, ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వెంటనే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు మహా ప్రస్థానం అంబులెన్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. వెంటనే పథకం అమలులోకి రావాలని నిర్ణయించిన ఏపీ సర్కార్, ఏడాదికి వీటి నిర్వహణకు రూ. 9.54 కోట్లు ఖర్చు పెట్టనుంది.అసలే మనిషి చనిపోయిన సమయంలో పడే రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వైద్యశాల నుండి మృతదేహాలను తరలించేందుకు కేవలం ఒక్క 108 కాల్ తో మహా ప్రస్థానం వాహనం ముందుకు రానుంది. దీనితో డబ్బులు అధికంగా వసూలు చేసే, అంబులెన్స్ సామ్రాజ్యానికి కొంత చెక్ పెట్టినట్లు చెప్పవచ్చు. మొత్తం మీద మహా ప్రస్థానం అంబులెన్స్ స్కీమ్ మంచిదేనంటున్నారు ఏపీ ప్రజలు.

















# ఆయన సూచనతో పవన్...

కాకినాడ, డిసెంబర్ 31 జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే ఆయన ఎంచుకున్న విషయాల్లో అతి ముఖ్యమైనది తనను సరైన రూట్ లో నడిపించే అధికారి కోసం. అందుకోసం చాలా అన్వేషణ జరిపారు. అనేక మంది అభిప్రాయాలను తీసుకున్నారు. సమాచారాన్ని సేకరించారు. చివరకు కేరళలో ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్న కృష్ణతేజ్ ను తన ఓఎస్డీగా నియమించుకున్నారు. కేంద్ర ప్రభుత్వంతో చెప్పి మరీ యువ ఐఏఎస్ అధికారి కృష్ణతేజను నియమించుకున్న తర్వాత తనకు అప్పగించిన ముఖ్యమైన శాఖలపై అధ్యయనం చేశారు. కొంతకాలం అధికారులతో సమీక్షలకే పరిమితమయిన పవన్ కల్యాణ్ ఇప్పుడు క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ఇక అనేక కేంద్ర ప్రథకాలను రాష్ట్రానికి తీసుకురావడం వెనక కూడా ఐఏఎస్ అధికారి కృష్ణతేజ సూచనలు ఉన్నాయంటున్నారు. కృష్ణతేజ ఈ పథకం కింద నిధులు తేవచ్చని పవన్ కల్యాణ్ కు చెప్పడం, దాని వల్ల ఎంత నిధులు వస్తాయి? ఏ మేరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయవచ్చు? ఏ ఏ ప్రాంతాల్లో వాటిని ఖర్చు పెట్టాలి? నిబంధనలు ఏంటి? వంటి వాటిపై పవన్ కు బ్రీఫింగ్ ఇవ్వడంతో పవన్ కల్యాణ్ వెంటనే కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులను తెప్పిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో నిధులు, సర్పంచ్ లకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడంతో పాటు గ్రామసభలను ఏర్పాటు చేసి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆ పనులను చేపట్టడం వంటివి చేస్తూ నిజంగానే పల్లె పండుగ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మారుమూల ప్రాంతాలకు రహదారుల సౌకర్యం లేకపోవడం, డోలీలతో రోగులను తీసుకెళ్లడం కొన్ని దశాబ్దాల నుంచి చూస్తునే ఉన్నాం. అయితే ప్రభుత్వాలు మారినా ఆ ప్రాంతాలకు రహదారుల నిర్మాణం జరగలేదు. అస్సలు దానిపై ఎవరూ దృష్టి కూడా పెట్టలేదు. కానీ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ ఆ ప్రాంతానికి రహదారుల నిర్మాణం జరగాల్సిందేనంటూ పట్టుబట్టి నిధులను కేటాయించారు. ఇప్పటికే కొన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ లోనూ నిధులను ఏజెన్సీలో రహదారుల నిర్మాణం కోసం పవన్ వెచ్చించే అవకాశముంది. పవన్ కల్యాణ్ కు ఒక వెసులు బాటు ఉంది. ఇతర మంత్రుల్లాగా ఆయన నిధుల కోసమో... మరెవరి ఆదేశాల కోసమో ఎదురు చూడాల్సిన పనిలేదు. ఆయనకు ఏది మంచి అనిపిస్తే అది చేయడానికి అనువైన వాతావరణం ఉంది. ఆయన మాటను, ఆదేశాలను ఎవరూ కాదనలేని పరిస్థితి ఏపీలో ప్రస్తుత రాజకీయాల్లో ఉంది. అందుకే ఆయన ఫ్రీగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనికి తోడు కృష్ణ తేజ వంటి మంచి అధికారి పక్కన ఉండటంతో ఇక ఆయనకు ఎదురులేకుండా పోతుంది. రాజకీయాల్లోకి వచ్చిన పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన జనసేనను నిజంగా జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నంలో ఈ యువ ఐఏఎస్ అధికారి సూచనలను పవన్ ను కరెక్ట్ డైరెక్షన్ లోనే పనిచేస్తున్నాయి. ఇటీవల కడప వెళ్లి వైసీపీ నేతల దాడిలో గాయపడిన ఎంపీడీవో జవహర్ ను పరామర్శించడం కూడా పవన్ కల్యాణ్ రాజకీయ పరిణితి ప్రదర్శించారంటున్నారు. సో.. డైరెక్షన్ కృష్ణతేజ అని జనసేనలో అందరూ చెబుతున్న విషయం.

# కొత్త ఆశలతో స్వాగతం పలకండి...

క్యాలెండర్ మారిపోయింది... కొత్త క్యాలెండర్ వచ్చేసింది.. కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేశాం,,,. 2024కి వీడ్కోలు పలికి.. సరికొత్త ఆశలతో 2025ను ఆహ్వానించాము..గడిచిన క్షణాల నుంచి మంచిని తీసుకొని రాబోయే కాలం లో విజయాల వైపు నడిచేందుకు న్యూ ఇయర్ తీర్మానాల్లో భాగంగా వారి డైరీలో ప్రణాళికలు రాసుకుంటున్నారు. ఇప్పటి వరకు చేయాలనుకున్నవి చేయలేకపోవడానికి కారణాలను పరిశీలించుకొని ఇకపై వచ్చే రోజుల్లో అన్ని సక్రమంగా చేసుకునేలా తమ కు తాము సూచనలు చేసుకుంటున్నారు. కొందరు రోజూ ఉదయం వాకింగ్ చేయడం, ఇంకొందరు జిమ్‌కు వెళ్లడం, మరికొందరు పుస్తకాలు చదవడం, కొత్త భాషలు నేర్చుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కొత్త ఏడాది.. కొత్తగా స్టార్ట్ చేయాలి. అలవాట్లు, అభిరుచుల విషయంలోనూ కొన్ని రిజల్యూషన్స్ తీసుకోవాలి. అప్పుడే మన జీవితం కూడా కొత్తగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ కొన్ని విషయాల్లో నియమాలు పెట్టుకోవాలి. లేదంటే కొత్త అనుకుంటూనే పాత రోతలోనే మిగిలిపోతాం. అందుకే మీలోని చెడును వదిలిపెట్టేయాలనే నియమం పెట్టుకోండి. రాబోయే ఏడాది దాన్ని సాధించడం కోసం కష్టపడాలి. వాటిని ఏదో రెండు మూడు రోజులు కాకుండా.. మీ మాటే శాసనంగా నిరంతరం ఫాలో అయితే మీకు మంచిది. మీ న్యూ ఇయర్ రిజల్యూషన్స్ మీ వ్యక్తిగత వృద్ధి కోసమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా చూసుకోండి. మీ ప్రియమైనవారితో మీ సంబంధాలను పెంచుకోండి. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. మీకు విలువ ఇస్తున్నారు కదా అని వారిని లైట్ తీసుకోకండి. మీ కుటుంబం, స్నేహితులు లేదా సహోద్యోగులు కావచ్చు. వారితో మంచి రిలేషన్ ఏర్పరచుకోవడానికి సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టడానికి ప్రయత్నించండి. ఇది మీ బంధాన్ని బలోపేతం చేస్తుంది. మీ మానసిక శ్రేయస్సుకు సానుకూలంగా దోహదం చేస్తుంది. కొత్త విషయాలను అన్వేషించడానికి, ప్రయత్నించడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ట్రై చేయండి. ఇది జీవితానికి గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం కోసం తలుపులను తెరిచి ఉంచండి. కొత్త అభిరుచిని కనుగొనండి. కొత్త విషయాలు తెలుసుకోండి. దానికోసం రీసెర్చ్ చేయండి. ఇది మీకు సబ్జెక్ట్ పెరిగేలా చేస్తుంది. అప్పుడు మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది. ఈ ఆధునిక జీవితంలో పర్యావరణంపై ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ప్రయత్నం చిన్నదైనా పర్యావరణంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అలాగే మీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను మంచి కోసం ఉపయోగించండి. ఆన్‌లైన్‌లో ఉన్నవన్నీ నిజం కాదని గుర్తుంచుకోండి. అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలి. మంచి కంటెంట్‌ను మాత్రమే షేర్ చేయండి. వీలైతే సోషల్ మీడియా తక్కువగా వాడండి. జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యమే మీ ప్రాధాన్యతగా ఉండాలి. వచ్చే ఏడాది సమతుల్యమైన, మరింత అనుకూలమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రయత్నించండి. వ్యాయామం కోసం ఓ అరగంట కేటాయించండి. మీ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. ఇది మీ శరీరంలో శ్వాస నియంత్రణ, జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది. అలాగే ఆర్థికంగా నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇందుకోసం ఖర్చులను తగ్గించుకోండి. కష్టపడి పని చేయాలి, లక్ష్యాల కోసం నిజాయితీగా ప్రయత్నించాలి. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా పొదుపు, ఖర్చు గురించి తెలియజేయండి. కొన్ని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సంపద పెరుగుతుందనుకునే విషయాల్లో పెట్టుబడులు పెట్టండి. మరో ముఖ్యమైన విషయం కొత్త ఏడాది అంటే పార్టీలు మాత్రమే కాదు. మత్తులో ఊగిపోవడం అంతకన్నా కాదు. రాబోయే ఏడాది జీవితం ఎంత అందంగా ఉండాలని మీరు కోరుకున్నా? మీ చుట్టూ ఉన్న పరిస్థితులు అందుకు దోహదపడాలి. చుట్టూ చీకట్లు అలముకుని ఉంటే మీరొక్కరే వెలుగులో బతకడం అసాధ్యం. కనుక సమాజాన్ని పట్టిపీడుస్తున్న అంధకారాన్ని పారద్రోలడం కూడా మన లక్ష్యాల్లో ఓ భాగంగా ఉండాలి. ఈ ఏడాదిలోనైనా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తామంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతుండటం విశేషం.

# మెదక్ జిల్లాల్లో పోలీసుల ఆత్మహత్యలు

మెదక్, డిసెంబర్ 31, మెదక్‌జిల్లాలో పోలీస్ శాఖలో సూసైడ్స్ ఆగడం లేదు. ఎస్సై, కానిస్టేబుల్ ఉదంతం మరువక ముందే మరో ఇద్దరు కానిస్టేబుల్స్ ఆదివారం ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మెదక్ జిల్లా కొల్చారం పోలీసెస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచే స్తున్న కాటూరి సాయికుమార్ స్టేషన్ ఆవరణలోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి భార్య శైలజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఏపీకి చెందిన సాయికుమార్ 1992లో పోలీస్ శాఖలో ఉద్యోగంలో చేరాడు. అప్పటి నుంచి నర్సాపూర్‌లో నివాసం ఉంటున్నారు. సాయి కుమార్‌కు ఇద్దరు కుమార్తెలు కాగా వారిద్దరికి వివాహాలు జరిగాయి. కొల్చారం పట్టణానికి చెందిన దివ్య అనే మహిళతో ఇటీవల సాయికుమార్‌కు పరి చయం ఏర్పడటంతో ఇద్దరూ ఫోన్లో మాట్లాడు కునేవారు. ఇది తెలిసిన మహిళ భర్త శివకుమార్, అల్లుడు కిరణ్ కుమార్‌లు సాయికుమార్‌ను డబ్బు కోసం వేధిస్తున్నారు. దివ్యను సాయికుమార్ వేధిస్తున్నాడని ఇటీవల ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదం తీవ్రమైతే పరువు పోతుందని సాయికుమార్ ఆందోళన చెందాడు. శనివారం విధులకు హాజరైన ఆయన ఆదివారం మార్నింగ్ బయటకు వెళ్లి పనిచేసే స్టేషన్‌కు వచ్చారు. చనిపోతున్నానంటూ కుటుంబ సభ్యులకు ఫోన్లో సమాచారం ఇచ్చి స్టేషన్ ఆవరణలో ఖాళీగా ఉన్న క్వార్టర్ వద్ద చెట్టుకు ఉరి వేసుకున్నారు. కుటుంబ సభ్యుల సమాచారంతో పోలీసులు సాయికుమార్ కోసం గాలించారు. క్వార్టర్ల వెనుక వైపు చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారుఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా రేపల్లె ప్రాంతానికి చెందిన సాయికుమార్ కుటుంబం మూడుదశాబ్దాలుగా నర్సాపూర్‌లో స్థిరపడింది. 1992లో ఉద్యోగంలో చేరారు. ఏడాది క్రితం కౌడిపల్లి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కొల్చారం వచ్చారు. 3 రోజుల కిందట కామారెడ్డిలో మృతిచెందిన ఎస్సై సాయికుమార్ కూడా కొల్చారం గ్రామస్తుడే కావడం అందరిని విషాదంలో నింపింది. భారీగా ఆదాయం వస్తుందనే నమ్మకంతో ఆన్‌లైన్‌లో అప్పులు చేసి రూ.25లక్షల పెట్టుబడులు పెట్టిన కానిస్టేబుల్ మోసపోయానని తెలిసి అప్పులు తీర్చలేననే భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనతో పాటు భార్యా పిల్లలకు విషం తాగించాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగ న్నపేటకు చెందిన బండారి బాలకృష్ణ తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. బాలకృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విధులకు హాజరై ఇంటికి వచ్చిన బాలకృష్ణ ఆందోళనగా ఉండటంతో భార్య ఆరా తీసింది. బాలకృష్ణ 15 రోజుల క్రితం అప్పులు చేసి.. మహారాష్ట్రకు చెందిన గుర్తు తెలియని కంపెనీలో విడతల వారీగా రూ. 25 లక్షలు పెట్టుబడి పెట్టాడు. తరువాత కంపెనీ నిర్వాహకులు స్పందించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించి బాలకృష్ణ ఆందోళనకు గురయ్యాడు. అధిక లాభాల మీద ఆశతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేదని, అంతా కలిసి చనిపో దామని భార్యను ఒప్పించాడు. శనివారం రాత్రి పడుకునే ముందు టీలో ఎలుకల మందు కలిపి భార్యతో కలిపి పిల్లలకు తాగించి తాను కూడా తాగారు. ఆ తర్వాత అంతా అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు స్పృహలోకి వచ్చిన బాలకృష్ణ ఉరి వేసుకుని ఉసురు తీసుకున్నారు. ఆయన భార్య సమీప బంధువులకు ఫోన్ చేయడంతో వారు వచ్చి ఆసుపత్రికి తరలించారు. బాలకృష్ణ భార్య, పిల్లలను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు.

# అంబేద్కర్ పార్క్ నిర్వహణ ఎలా

విజయవాడ, డిసెంబర్ 31,విజయవాడ నగరం నడిబొడ్డున సరిగ్గా ఏడాది క్రితం ప్రారంభించిన 206 అడుగుల ఎత్తైన అంబేడ్కర్ విగ్రహ నిర్వహణ భారంగా మారిందని వివిధ ప్రభుత్వ శాఖలు చేతులెత్తేస్తున్నాయి. ప్రతి నెల రూ.21లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తుండటంతో విగ్రహ నిర్వహణ భారాన్ని వదిలించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం పేరుతో ఈ ఏడాది జనవరిలో విజయవాడలో 206 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. నగరం మధ్యలో ఉన్న పిడబ్ల్యుడి గ్రౌండ్స్‌లో 125 అడుగుల విగ్రహాన్ని 80 అడుగుల ఎత్తైన పీఠంపై ఏర్పాటు చేశారు. 19ఎకరాల స్వరాజ్యమైదానంలో భారీ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టడం ద్వారా రాజకీయంగా లబ్ది కలుగుతుందని వైసీపీ భావించింది. రూ.200కోట్ల అంచనాలతో చేపట్టిన పనులు చివరకు రూ.400కోట్లకు పెరిగిపోయాయి. తెలంగాణలో అందులో సగం ఖర్చుతోనే అన్ని పనుల్ని పూర్తి చేశారు. ఏపీలో ఖర్చు అంచనాలను మించిపోయినా ఇంకా పనులు మాత్రం పూర్తి కాలేదు. కొందరు ఐఏఎస్ అధికారులు విగ్రహ నిర్మాణంలో చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు ఉన్నా దానిపై ఎలాంటి విచారణ చేయలేదు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు స్మృతివనం నిర్వహణకు ప్రతి నెల రూ.21లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంత డబ్బును వెచ్చించడం తమకు భారం అవుతోందని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం భావిస్తున్నాయి. విగ్రహ సందర్శన, ఎంట్రీల కోసం వసూలు చేస్తున్న ఫీజులతో నెలకు రూ.ఐదారు లక్షలు కూడా ఆదాయం రావడం లేదు. దీంతో ఈ ప్రాజెక్టును ఎలా వదిలించుకోవాలనే యోచనలో ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. దీనికి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానించాలని ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఉంది. అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం ఉన్న ప్రాంగణాన్ని ఆదాయం వచ్చేలా తీర్చదిద్దాలనే ఆలోచన ఉన్నా దానిపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయంలో స్పష్టత కొరవడింది. ఇటీవల ఈ ప్రాంగణంలో అనధికారిక ప్రదర్శన ఏర్పాటు చేయడంతో అంబేడ్కర్ విగ్రహంపై ఈ రగడ మొదలైంది. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన ఇరిగేషన్ శాఖకు చెందిన పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌ను స్వరాజ్య మైదాన్‌గా గుర్తింపు ఉంది. స్వాతంత్ర్యానికి ముందు నుంచి నగరంలో సువిశాలమైన ప్రాంగణానికి గుర్తింపు ఉంది. ఈ ప్రాంగణానికి ఘనమైన చరిత్ర ఉంది. విజయవాడ నగరంలో మధ్యలో విగ్రహ ఏర్పాటు ద్వారా ఓటర్లకు చేరువ కావాలనే ఉద్దేశంతో నగరం మధ్యలో విగ్రహ ప్రతిష్టాపన చేసినా అది ఫలించలేదు. విగ్రహ నిర్మాణానికి ముందు పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌లో క్రమం ప్రైవేట్ ఎగ్జిబిషన్లు నడిచేవి. ఈ ప్రాంగణం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చేతిలోకి వచ్చాక కొందరు ఆదాయం కోల్పోయారు. ఇటీవల విగ్రహ ప్రాంగణంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడంతో రగడ మొదలైంది. ఓ వైపు ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదంటూనే ప్రైవేట్ ప్రదర్శనలు ఏర్పాటు చేయడంపై ప్రత్యర్థులు ప్రచారం ఉధృతం చేశారు. జిల్లా యంత్రాంగం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వాకంతో ఈ రగడ మొదలైనట్టు తెలుస్తోంది. విజయవాడ నగరం మధ్యలో సువిశాలమైన స్థలంతో పాటు పార్కింగ్ సదుపాయాలతో ఉన్న ప్రాంగణాన్ని విదేశీ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారు. ఇందుకు అవసరమైన డిజైన్లను కూడా రూపొందించారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు కోట్లాది రుపాయల్ని ప్రైవేట్ హోటళ్లకు చెల్లిస్తున్నారు. విజయవాడలో నిర్మిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటే ప్రభుత్వానికి ఖర్చు కలిసొచ్చే అవకాశం కూడా ఉంటుంది. ప్రైవేట్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు కమిషన్ల ప్రాతిపదికన పెద్ద ఎత్తున బిల్లులు చెల్లించడానికి ఏపీ ప్రభుత్వ శాఖలు అలవాటు పడిపోయాయి. అంబేద్కర్ పార్క్‌లో ఆడిటోరియం, మ్యూజియం, కాన్ఫరెన్స్ హాళ్లలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచించడం లేదు. ఈ హాళ్లను ప్రైవేట్ కార్యక్రమాలకు కూడా అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉంటుంది. మరోవైపు అంబేద్కర్ పార్క్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడంపై ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో రూ.400కోట్లతో నిర్మించిన పార్క్ నిర్వహణను ప్రైవేట్ వారికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. గత పాలకుల అసమర్థత, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి తీరని నష్టం జరిగింది. విధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తున్నాము. భావితరాలకు ఉపయోగపడే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ప్రజల్లో చర్చ జరగాలని ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు హైబ్రీడ్ విధానంలో ప్రైవేటు పార్టనర్ షిప్‌ను చేర్చే అంశాన్ని ఆలోచిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ప్రాజెక్టు గురించి కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించానని డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు.

సకాలంలో నిధులు అందితే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు.

# వైకుంఠ ఏకాదశికి భారీగా ఏర్పాట్లు

తిరుమల, డిసెంబర్ 31, తిరుమలలో వైకుంఠ ఏకాదశికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఈవో స్పష్టం చేశారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని చెప్పారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2025 జనవరి 10 నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. జనవరి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు ఈ అవకాశం ఉంటుంది. ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఆలయన ఈవో జె.శ్యామల రావు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి కీలక విషయాలను వెల్లడించారు. అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దవుతాయని చెప్పారు. ఈవో చెప్పిన ముఖ్య విషయాలు ఇక్కడ చూడండి?

దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు.

సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు.

ఆఫ్‌లైన్‌లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఇస్తారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు.

జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు.

తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు.

భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తారు.

దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.

భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఈ 10 రోజులలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు, అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది.

జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.

జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# బడ్జెట్ కసరత్తు షురూ...

న్యూఢిల్లీ, డిసెంబర్ 31, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పరిశ్రమ ప్రతినిధులతో ఐదవ ప్రీ-బడ్జెట్ సంప్రదింపులకు అధ్యక్షత వహించారు. రాబోయే కేంద్ర బడ్జెట్ 2025-26 సన్నాహాల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. ఈ సంప్రదింపులు రాబోయే బడ్జెట్‌లో కీలకమైన ఆర్థిక ప్రాధాన్యతలు, రంగాల సవాళ్లను పరిష్కరిస్తున్నట్లు నిర్ధారించడానికి పరిశ్రమ ప్రముఖుల నుంచి అంతర్దృష్టులు, సూచనలను సేకరించడంపై దృష్టి సారించిందట. ఆర్థిక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో "న్యూఢిల్లీలో రాబోయే కేంద్ర బడ్జెట్ 2025-26కి సంబంధించి పరిశ్రమ ప్రతినిధులతో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల కేంద్ర మంత్రి ఏనిబతిబిష్ణజీతీజీఏజీని అధ్యక్షతన ఐదవ ప్రీ-బడ్జెట్ సంప్రదింపులు" అని పేర్కొంది. మంత్రిత్వ శాఖ ప్రకారం, ఆర్థిక కార్యదర్శితో సహా సీనియర్ అధికారులు, పెట్టుబడి, పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ విభాగం , ఆర్థిక వ్యవహారాల శాఖ, పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చలకు మార్గనిర్దేశం చేసేందుకు ఆర్థిక అంతర్దృష్టులను అందిస్తూ భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా పాల్గొన్నారు. ఆర్థిక వృద్ధిని పెంపొందించే, పరిశ్రమలకు మద్దతు ఇచ్చే విభిన్న వాటాదారుల అవసరాలను తీర్చే బడ్జెట్‌ను రూపొందించడంలో ఈ సంప్రదింపులు కీలకమైనవిగా భావిస్తున్నారు. అంతకుముందు సీతారామన్ 2025-26 కేంద్ర బడ్జెట్‌కు సన్నాహకంగా ఎగుమతి, వాణిజ్యం, పరిశ్రమల రంగాల వాటాదారులు, నిపుణులతో గురువారం నాల్గవ ప్రీ-బడ్జెట్ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు. సీతారామన్ ఇప్పటివరకు ఓఎఇలు, రైతుల సంఘాలు, ఆర్థికవేత్తలతో సహా వివిధ వాటాదారులతో వరుస సమావేశాలను నిర్వహించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ నిపుణులు, పరిశ్రమల ప్రముఖులు, ఆర్థికవేత్తలు, రాష్ట్ర అధికారులతో ఏటా అనేక ప్రీ-బడ్జెట్ సంప్రదింపుల సమావేశాలను నిర్వహిస్తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను సిద్ధం చేసేందుకు అధికారికంగా కసరత్తు ఇప్పటికే ప్రారంభమైంది. కన్వెన్షన్ ప్రకారం, 2025-26 బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న ప్రవేశపెడతారు. 2025-26 బడ్జెట్ నిర్మలా సీతారామన్ ఎనిమిదవ బడ్జెట్ అవుతుంది. మోడీ 3.0 పదవీకాలానికి సంబంధించి కీలక ప్రకటనలు, ప్రభుత్వ ఆర్థిక మార్గదర్శకత్వంపై అందరి దృష్టి ఉంటుంది. ఇక ఆదాయపు పన్నులో ఉపశమనం కోసం దేశంలోని వేతన తరగతి నుంచి ప్రతి సంవత్సరం డిమాండ్ ఉంటున్న విషయం తెలిసిందే. గత ఏడాది కూడా ప్రజలు పన్ను శ్లాబులను మార్చాలని ఆర్థిక మంత్రిని కోరారు కూడా. అయితే ఈసారి పన్ను నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన వెలువడనుంది. ఇక మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలిస్తోందని సమాచారం. వార్షికాదాయం రూ.15 లక్షల వరకు ఉన్న వారికి ఈ ఉపశమనం కల్పించే అవకాశం ఉందట.

# 2024లో కాలం చేసిన ప్రముఖులు

హైదరాబాద్, డిసెంబర్ 31, c2024 సంవత్సరం ముగియనుంది. ఈ సంవత్సరంలో భారతదేశానికి తీవ్ర నష్టం చేకూరిందనే చెప్పాలి. ఎందుకంటే ఈ ఏడాదిలోనే చాలా మంది గొప్ప భారతీయులు తమ అభిమానులకు బాధను మిగిల్చి పరలోకాలకు వెళ్లిపోయారు. చనిపోయిన ఇండియన్ సెలబ్రిటీలంతా తమ తమ రంగాలలో రాణించి లక్షలు, కోట్ల సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నారు.నైపుణ్యంతో, డెడికేషన్ తో స్టార్ డం పొందారు. వీరంతా బిజినెస్, సినిమా, సాహిత్యం, సంగీతం రంగాలలో భారత సంస్కృతికి, వృత్తి నైపుణ్యానికి వన్నె తీసుకువచ్చారు. ఇప్పుడు ఈ గొప్పవారంతా లేకపోవడంతో ఆయా రంగాలలో వారి లెగసీ మాత్రమే గుర్తుగా ఉండిపోతుంది. ఆ రంగాలలో వారు లేని వెలితి స్పష్టంగా కనిపిస్తోంది.ఈ సంవత్సరం చనిపోయిన ప్రముఖులలో ముందువరుసలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఉన్నారు. ఆయన దేశభివృద్ధి కోసం, గతి తప్పిన ఆర్థిక వ్యవస్థను తిరిగి అభివృద్ధి నడపడం కోసం అసామాన్యమైన కృషి చేశారు. ఆ తరువాత అందరి అప్పుడు, సమాజానికి విలువలతో కూడిన వ్యాపారం, మానవత్వం, కరుణ సందేశాలను అందించిన లెజండరీ పారిశ్రామిక వేత్త రతన్ టాటా ఉన్నారు. ఇండియన్ బిజినెస్ కు నైతిక విలువల జోడిస్తే రతన్ టాటా మూర్తీభవిస్తారు.రతన్ టాటా తరువాత ప్రముఖ సంగీతకారుడు, తబలా లెజెండ్ జాకీర్ హుస్సేన్ సంగీత అభిమానులకు విషాదం మిగిల్చారు. ఆయనతో పాటు క్లాసికల్ సింగర్ ఉస్తాద్ రాషిద్ ఖాన్ కూడా ఈ సంవత్సరంలోనే మరణించడం క్లాసికల్ సంగీత ప్రియులకు బాధను కలిగించే విషయం. సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించిన గాయని శారదా సిన్హా కూడా 2024లోనే మరణించారు.పాశ్చాత్య దేశాలకు ఇండియన్ ఫ్యాషన్ ప్రాముఖ్యం తెలియజేసిన ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ రోహిత్ బాల్ కూడా ఈ సంవత్సరంలోనే చనిపోయారు. ప్రముఖ వ్యాపారవేత్త రామోజీ రావు, ఉర్దూ ప్రసిద్ధ కవి మునవ్వర్ రాణా కూడా వారి అభిమానులకు విషాదం మిగిల్చి వెళ్లిపోయారు.

2024లో మరణించిన ఇండియన్ సెలబ్రిటీల జాబితా

మన్మోహన్ సింగ్
వృత్తి: భారత మాజీ ప్రధాని, ఖీఃఎ గవర్నర్
మరణించిన తేదీ: డిసెంబర్ 26, 2024
మరణానికి కారణం: వయస్సు సంబంధిత సమస్యలు

రతన్ టాటా
వృత్తి: పారిశ్రామికవేత్త
మరణించిన తేదీ: అక్టోబర్ 9, 2024
మరణానికి కారణం: వయస్సు సంబంధిత సమస్యలు

జాకీర్ హుస్సేన్
వృత్తి: తబలా మాస్ట్రో
మరణించిన తేదీ: డిసెంబర్ 15, 2024
మరణానికి కారణం: ఇడియోపతిక్ పల్మనరీ ఫైబ్రోసిస్ (దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి)

ఉస్తాద్ రషీద్ ఖాన్
వృత్తి: క్లాసికల్ సింగర్
మరణించిన తేదీ: జనవరి 9, 2024
మరణానికి కారణం: ప్రోస్టేట్ క్యాన్సర్

శారదా సిన్హా
వృత్తి: జానపద గాయకుడు
మరణించిన తేదీ: నవంబర్ 5, 2024
మరణానికి కారణం: బ్లడ్ పాయిజనింగ్ సమస్యలు

పంకజ్ ఉదాస్
వృత్తి: గజల్ సింగర్
మరణించిన తేదీ: ఫిబ్రవరి 26, 2024
మరణానికి కారణం: దీర్ఘకాలిక అనారోగ్యం

రితురాజ్ సింగ్
వృత్తి: నటుడు
మరణించిన తేదీ: ఫిబ్రవరి 26, 2024
మరణానికి కారణం: కార్డియాక్ అరెస్ట్

సుహాని భట్నాగర్
వృత్తి: బాల నటి
మరణించిన తేదీ: ఫిబ్రవరి 20, 2024
మరణానికి కారణం: డెర్మాటోమియోసిటిస్ (అరుదైన ఇన్ఫ్లమేటరీ వ్యాధి)

వికాస్ సేథి
వృత్తి: టీవీ నటుడు
మరణించిన తేదీ: సెప్టెంబర్ 8, 2024
మరణానికి కారణం: కార్డియాక్ అరెస్ట్

రామోజీ రావు
వృత్తి: మీడియా వ్యవస్థాపకుడు
మరణించిన తేదీ: జూన్ 8, 2024
మరణానికి కారణం: దీర్ఘకాలిక అనారోగ్యం

# ఇస్రో సరికొత్త రికార్డ్...

బెంగళూరు, డిసెంబర్ 31, (న్యూస్ పల్స్) ఇస్రో పెద్ద రికార్డులు సృష్టించింది. అమెరికాకు చెందిన నాసా వంటి అంతరిక్ష సంస్థలకు ఇస్రో గట్టి పోటీనిస్తోంది. తాజాగా, ఇస్రో మరో చరిత్ర సృష్టించింది. శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ-సీ60 రాకెట్ నుంచి 2 చిన్న అంతరిక్ష నౌకలను ప్రయోగించారు. భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో రెండు రాకెట్లను డాకింగ్, అన్‌డాకింగ్ చేయడం ఇస్రో చరిత్రలో ఇదే తొలిసారి. అంటే వేల కిలోమీటర్లు.. గంటకు 200 కి.మీ వేగంతో ఎగురుతూ, అంతరిక్షంలో నిర్దిష్ట ప్రదేశంలో 2 స్పేస్‌క్రాఫ్ట్‌లను కలపడం-స్పేస్ డాకింగ్ ప్రయోగాలకు ఉద్దేశించిన ఖూఒం-అ60ని ఇస్రో ప్రయోగించిందిస్వీయ పరిజ్ఞానం, స్వదేశీ యువ శాస్త్రవేత్తలతో తెలుగు నేలపై రూపకల్పన చేసిన స్పేస్ డెక్స్.. స్పాడెక్స్ గా పిలిచే ఈ ఉపగ్రహాన్ని.. ఇస్రో ప్రయోగ కేంద్రమైన తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి పంపింది. ఖూఒం సిరీస్‌లో ఇది 62వ ప్రయోగం కాగా ఇప్పటివరకు 59 ప్రయోగాలు విజయవంతమయ్యాయి. ఇక ఖూఒం కోర్ అలోన్ దశతో చేసే 18వ ప్రయోగం కావడం విశేషం.ఈ మిషన్ విజయవంతం అయిన తర్వాత, భారతదేశం అమెరికా, రష్యా, చైనా ఎలైట్ క్లబ్‌లో చేరింది. మోఖీా ఈ మిషన్ పేరు స్పేస్ డాకింగ్ ప్రయోగం అంటే రాజూజీఆవలీ గా భావిస్తారు. ఈ డాకింగ్ సిస్టమ్‌పై ఇస్రో ఇప్పుడు పేటెంట్ తీసుకోవడం భారతదేశానికి గర్వకారణం. ఎందుకంటే, సాధారణంగా ఏ దేశమూ డాకింగ్, అన్‌డాకింగ్ క్లిష్టమైన వివరాలను వెల్లడించదు. అందువల్ల మోఖీా దాని స్వంత డాకింగ్ యంత్రాంగాన్ని సృష్టించుకోవలసి వచ్చింది.అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్‌ను నిర్మించాలనే కల, చంద్రయాన్-4 విజయం ఈ మిషన్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ మిషన్‌లో 2 అంతరిక్ష నౌకలు ఉన్నాయి. ఒకదాని పేరు టార్గెట్. కాగా మరొకదాని పేరు చేజర్. రెండింట బరువు 220 కిలోలు. ఖూఒం-అ60 రాకెట్ నుండి 470 కి.మీ ఎత్తులో రెండు వ్యోమనౌకలను వేర్వేరు దిశల్లో ప్రయోగించనున్నారు.ఈ సమయంలో టార్గెట్, ఛేజర్ వేగం గంటకు 28 వేల 800 కిలోమీటర్లకు చేరుకుంటుంది. డాకింగ్ ప్రక్రియ ప్రారంభించిన 10 రోజుల తర్వాత ప్రారంభమవుతుంది. అంటే టార్గెట్, ఛేజర్ ఒకదానితో ఒకటి అనుసంధానించి ఉంటాయి. ఛేజర్ వ్యోమనౌక సుమారు 20 కిలోమీటర్ల దూరం నుండి లక్ష్య వ్యోమనౌక వైపు కదులుతుంది. దీని తరువాత, ఈ దూరం 5 కిలోమీటర్లకు, ఆపై ఒకటిన్నర కిలోమీటర్లకు తగ్గుతుంది. ఆ తర్వాత అది 500 మీటర్లుగా మారుతుంది.ఛేజర్, టార్గెట్ మధ్య దూరం 3 మీటర్లు ఉన్నప్పుడు.. డాకింగ్ ప్రక్రియ అంటే రెండు అంతరిక్ష నౌకలను కలిపే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఛేజర్, టార్గెట్ కనెక్ట్ అయిన తర్వాత విద్యుత్ శక్తి బదిలీ అవుతుంది. ఈ మొత్తం ప్రక్రియ భూమి నుండే నియంత్రించడం జరుగుతుంది. ఈ మిషన్ ఇస్రోకి ఒక పెద్ద ప్రయోగం, ఎందుకంటే భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలు ఈ మిషన్‌పై ఆధారపడి ఉంటాయి.ఈ డాకింగ్-అన్‌డాకింగ్ టెక్నిక్ చంద్రయాన్-4 మిషన్‌లో ఉపయోగించడం జరుగుతుంది. అంటే చంద్రయాన్-4 మిషన్ విజయం స్పేస్‌ఎక్స్ విజయంపై ఆధారపడి ఉంటుంది. ఈ మిషన్ సాంకేతికత నాసా వంటి దాని స్వంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడానికి ఉపయోగించ జరుగుతుంది. ఇది కాకుండా, ఉపగ్రహ సర్వీసింగ్, ఇంటర్‌ప్లానెటరీ మిషన్‌లు, చంద్రునిపైకి మానవులను పంపడానికి కూడా ఈ సాంకేతికత అవసరం. ఇస్రో ప్రకారం, ఒకే మిషన్‌ను అనేక దశల్లో ప్రారంభించినప్పుడు ఈ సాంకేతికత అవసరం.

# తెలంగాణ రీ బ్రాండింగ్....

## పోలీసుల లోగో మార్పు

హైదరాబాద్, డిసెంబర్ 31. తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం పోలీసు చిహ్నాన్ని 'టీఎస్" (తెలంగాణ రాష్ట్రం) నుంచి టీజీ(తెలంగాణ ప్రభుత్వం) గా మార్చడానికి తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి మధ్య కొనసాగుతున్న రాజకీయ పోటీకి ప్రతీక.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే టీఎస్ స్థానంలో టీజీ తెచ్చింది. రిజిస్ట్రేషన్లు అన్నీ టీఎస్‌కు బదులుగా టీసీతో జరుగుతున్నాయి. టీఎస్ఆర్టీసీ కూడా టీజీఆర్టీసీగా మారింది. ఇక ఇప్పుడు టీఎస్ పోలీస్‌లోగో కూడా మారిపోయింది. తెలంగాణ హోం శాఖ ఇటీవల కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా ప్రకటించారు. ఈ మార్పుల్లో భాగంగా, కానిస్టేబుల్‌ల నుంచి నాన్‌కేడర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వరకు ఉన్న సిబ్బందికి పీక్ క్యాప్‌పై మోనోగ్రామ్‌లో ఇప్పుడు "టీఎస్""కి బదులుగా "టీజీ" ఉంటుంది. అదనంగా, గతంలో 'తెలంగాణ స్టేట్ పోలీస్' అని చదివిన లోగో ఇప్పుడు 'తెలంగాణ పోలీస్'గా సరళీకృతం చేయబడుతుంది. అంతేకాకుండా, షోల్డర్ బ్యాడ్జ్‌లకు కూడా అప్‌డేట్‌లు ఉంటాయి.తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం పోలీసు చిహ్నాన్ని 'టీఎస్" (తెలంగాణ రాష్ట్రం) నుంచి టీజీ(తెలంగాణ ప్రభుత్వం) గా మార్చడానికి తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి మధ్య కొనసాగుతున్న రాజకీయ పోటీకి ప్రతీక. ఈ చర్య ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేసిన విస్తృత రీబ్రాండింగ్ ప్రయత్నంలో భాగం, ఇందులో కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)హయాంలో బీఆర్ఎస్ హయాంలో స్థాపించబడిన రాష్ట్ర చిహ్నాలు మరియు చిహ్నాలను మార్చడం కూడా ఉందివాహన రిజిస్ట్రేషన్ ప్లేట్లలో అత్యంత ముఖ్యమైన మార్పు ఒకటి. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా అధికారికంగా అన్ని వాహనాలకు సంబంధించిన రాష్ట్ర కోడ్ 'టీఎస్' నుంచి 'టీజీ'కి మార్చబడింది. ఈ అప్‌డేట్ అన్ని కొత్త వాహనాల రిజిస్ట్రేషన్‌లకు తక్షణమే అమలులోకి వస్తుంది, ఇది మునుపటి అడ్మినిస్ట్రేషన్ బ్రాండింగ్ నుండి స్పష్టమైన నిష్క్రమణను సూచిస్తుంది. వాహన రిజిస్ట్రేషన్‌తో పాటు వినియోగం ప్రభుత్వంలోని అన్ని అధికారిక పత్రాలు కమ్యూనికేషన్‌లకు విస్తరించబడుతుంది. ఇందులో విధాన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు, సర్క్యులర్ నివేదికలు ఉన్నాయి, ఇవి ఇప్పుడు కొత్త సంక్షిప్తీకరణను ప్రతిబింబించేలా తప్పనిసరి. ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర ఏజెన్సీలు, స్వయంప్రతిపత్త సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ఈ ఆదేశం వర్తిస్తుంది, అన్ని రకాల అధికారిక కమ్యూనికేషన్‌లు కొత్త గుర్తింపుకు అనుగుణంగా ఉండేలా చూస్తాయి.ఈ మార్పు ప్రభుత్వ కార్యాలయాల లోపల, వెలుపల, అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో అనుబంధించబడిన వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ ప్రాంతాలలో 'టీఎస్'కి సంబంధించిన అన్ని సూచనలు 'టీజీ'తో భర్తీ చేయబడతాయి, ఇది వివిధ కమ్యూనికేషన్ ఛానెల్‌లలో కొత్త బ్రాండింగ్‌ను బలోపేతం చేస్తుంది. ఇంకా, ఈ మార్పుతో కలిపి ఇతర రాష్ట్ర చిహ్నాలను నవీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది

# క్లోజ్ కానున్న మూడు రకాల బ్యాంక్ అకౌంట్లు

ముంబై, డిసెంబర్ 31, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ వ్యవస్థలో అనేక మార్పులు చేసింది. బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నిబంధనలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఇది లక్షలాది ఖాతాదారులపై ప్రభావం చూపుతుంది. ఆర్బీఐ సూచనల ప్రకారం మూడు ప్రత్యేక రకాల ఖాతాలు మూసివేయబడతాయి. మోసాల కేసులను అరికట్టేందుకు ఆర్‌బీఐ ఈ చర్య తీసుకుంది. దీంతో బ్యాంకింగ్ రంగంలో పారదర్శకత, భద్రత రెండూ పెరుగుతాయి. కొత్త నిబంధనలతో మోసాల ప్రమాదం కూడా తగ్గుతుంది. ఈ మార్పుల గురించి ముందుగానే తెలుసుకోవడం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. తద్వారా మీరు మీ ఖాతా క్లోజ్ కాకుండా సేవ్ చేసుకోవచ్చుప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజల బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును దోచుకోవడానికి గద్దల్లా పొంచి ఉన్నారు. వారు మెసేజ్ లు, ఇమెయిల్‌లు, సోషల్ మీడియా పోస్ట్‌లలో ప్రమాదకరమైన లింక్‌లను పోస్ట్ చేయడం ద్వారా వ్యక్తుల సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. లేదంటే ఫోన్ కాల్స్ లో అమాయకుల నుంచి బ్యాంకు, వ్యక్తిగత వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అప్పుడు వారు ఖాతా నుండి అదృశ్యమవుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టేందుకు, కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక చర్యలు తీసుకుంటోంది. ఇది జనవరి 1, 2025 నుండి బ్యాంకింగ్ వ్యవస్థలో కొత్త నిబంధనలను అమలు చేస్తుంది.రిజర్వ్ బ్యాంక్ జనవరి 1 నుండి మూడు రకాల బ్యాంక్ ఖాతాలను మూసివేస్తుంది. ఇది బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా చేస్తుంది. కస్టమర్‌లను డిజిటల్ బ్యాంకింగ్‌ని ఉపయోగించమని ప్రోత్సహించడం , వారి కేవైసీ(నోయువర్ కస్టమర్) వివరాలను అప్‌డేట్ చేయడం కూడా దీని లక్ష్యం. కొత్త సంవత్సరంలో అమల్లోకి వచ్చే కీలక నియమాలు, అవి బ్యాంక్ కస్టమర్‌లను ఎలా ప్రభావితం చేస్తాయనే వివరాలను తెలుసుకుందాం.

డార్మెంట్ అకౌంట్లు : ఇవి చాలా కాలం పాటు, సాధారణంగా రెండేళ్లపాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు జరగని అకౌంట్లు.

ఇన్‌యాక్టివ్ అకౌంట్లు : కనీసం ఒక సంవత్సరం పాటు ఇన్‌యాక్టివ్‌గా ఉన్న అకౌంట్లు.

జీరో బ్యాలెన్స్ అకౌంట్లు : ఇవి ఎలాంటి డిపాజిట్లు లేదా యాక్టివిటీ లేని అకౌంట్లు. చాలా కాలం పాటు జీరో బ్యాలెన్స్ ఉంటే అకౌంట్లు.

ఇన్ యాక్టీవ్ ఖాతాలు దుర్వినియోగం లేదా మోసానికి గురయ్యే అవకాశం ఉంది. వాటిని మూసివేయడం వల్ల సిస్టమ్ సురక్షితంగా ఉంటుంది. అలాగే, చాలా కాలంగా ఉపయోగించని ఖాతాలను తొలగించడం వల్ల బ్యాంకులు తమ కార్యకలాపాలను మెరుగ్గా నిర్వహించగలుగుతాయి. కస్టమర్‌లు తమ ఐజఅ వివరాలను అప్‌డేట్ చేస్తారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగిస్తారు. యాక్టివ్ ఖాతాల వినియోగంతో, బ్యాంకులు తమ కస్టమర్ల అప్‌డేట్ వివరాలను నిర్వహిస్తాయి.బ్యాంక్ కస్టమర్లపై ప్రభావం బ్యాంక్ కస్టమర్లు తమ ఖాతాలను మూసివేయకుండా నిరోధించడానికి కొన్ని చర్యలు తీసుకోవచ్చు.

ఐజఅ వివరాలను అప్‌డేట్ చేయండి. మీ వ్యక్తిగత వివరాలు అప్‌డేట్ అయ్యాయని నిర్ధారించుకోండి. అవి బ్యాంక్ ద్వారా ధృవీకరించబడ్డాయో లేదో క్రాస్ చెక్ చేయండి. క్రమం తప్పకుండా లావాదేవీలు నిర్వహించండి. చిన్న లావాదేవీలు కూడా మీ ఖాతాను యాక్టివ్‌గా ఉంచుతాయి. జీరో బ్యాలెన్స్ ఖాతాలను కూడా మూసివేయకుండా నిర్వహించాలి. కొత్త నిబంధనలకు అనుగుణంగా, సౌలభ్యం కోసం ఆన్‌లైన్ లేదా మొబైల్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించండి. ఈ నిబంధనలను అమలు చేయడంలో బ్యాంకులదే కీలకపాత్ర. వారు కొత్త నిబంధనల గురించి కస్టమర్‌లకు తెలియజేయాలి, వారి ఖాతాలను సక్రియంగా ఉంచడంలో వారికి సహాయపడాలి. డిజిటల్ బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించాలి.

# టీటీడీపీకి పూర్వ వైభవం సాధ్యమేనా

హైదరాబాద్, డిసెంబర్ 31, తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు భావిస్తున్నారు. అయితే ఇందుకోసం పార్టీ పరిస్థితులపై తెలంగాణలో సర్వేలు కూడా చేయించారన్న వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ కిషోర్ టీం సర్వే చేసి కొన్ని నివేదికలను చంద్రబాబుకు ఇచ్చినట్లు సమాచారం అందుతుంది. తెలంగాణలో ఓటు బ్యాంకు ఉంది కానీ, నాయకత్వలోపం ఉందన్నది ఆ నివేదిక సారంశమట. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి చంద్రబాబు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. అయితే అందులో విజయావకాశాలపై ఆయన సర్వేచేయిస్తే నాయకత్వ లేమి పార్టీని వెంటాడుతుందని ప్రశాంత్ కిషోర్ టీం చెప్పిందని అంటున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి కనీసం కొన్ని స్థానాల్లో గెలిచినా.. గెలవకపోయినా తమకంటూ ఒక నాయకత్వం ఏర్పడుతుందని చంద్రబాబు భావిస్తున్నారు. ఎటూ ఏపీలో అధికారంలో తెలుగుదేశం పార్టీ ఉంది కాబట్టి నిధులకు కొరత లేదు. నిధులను వెచ్చించయినా కొన్ని చోట్ల పసుపు జెండాను తెలుగుదేశం జెండాను ఎగురవేయగలిగితే పార్టీకి పూర్వ వైభవం వచ్చినట్లేనని ఆయన లెక్కలు వేసుకుంటున్నారు. ఓట్లు ఉన్నాయి కానీ లీడర్ షిప్ లేకపోవడంతో అసెంబ్లీ ఎన్నికలకు ఇబ్బందిగా మారుతుందని భావిస్తున్నారు. అందుకే లోకల్ బాడీ ఎన్నికల నుంచే పార్టీలో లీడర్లను తయారు చేయడం ప్రారంభిస్తే అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజవర్గాల్లో పోటీకి సరైనోళ్లు దొరుకుతారని ఆయన భావిస్తున్నారు.. అందుకే తెలంగాణలో పార్టీకి తిరిగి ప్రాణం పోయడానికి ఆయన ప్రశాంత్ కిషోర్ టీం ను ఉపయోగించుకున్నట్లు అర్థమవుతుంది. అయితే తెలంగాణలో తిరిగి సైకిల్ పార్టీ నిలదొక్కుకోవడం అంత సులువు కాదు. కొన్నిప్రాంతాల్లో తప్ప ఎక్కడా టీడీపీ, వైసీపీ వంటి ఏపీకి చెందిన నాయకత్వం ఉన్న పార్టీలకు అవకాశం మాత్రం లేదన్నది అందరికీ తెలిసిందే. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నిధులు, నీళ్లు. నియామకాలపైన. తిరిగి వీరి చేతుల్లో పడితే వాటిలో తమకు అన్యాయం జరుగుతుందని సహజంగానే తెలంగాణ ప్రజలు భావిస్తారు. మొన్నటి వరకూ మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో టీడీపీ కొంత కనిపించినా ఇప్పుడు కేవలం ఖమ్మం జిల్లాలోనే అక్కడక్కడా కనిపిస్తుంది ఖమ్మం జిల్లాలో అది కూడా గెలిచేంత స్థాయిలో టీడీపీ లేదన్నది వాస్తవం. అదే పరిస్థితుల్లో ఖమ్మం జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం కొందరిని మాత్రం ఓడించగలరన్నది అంతే నిజం. ఇక హైదరాబాద్ నగరంలో టీడీపీని అభిమానించే వారున్నప్పటికీ వారి ఓట్లు ఇటు వైపు మరిలే అవకాశాలు లేవనే అనిపిస్తుంది. ఇక్కడ సెటిలయిన వారు కూడా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు అనుకూలంగా మారిపోయిన తర్వాత ఇన్నేళ్లు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు మళ్లీ అధికారంలోకి రావడం అత్యాశే అవుతుందన్నభావన వారిలో ఉంటుంది. అందుకే చంద్రబాబు కేవలం తెలుగుదేశం పార్టీకి జాతీయ హోదా కోసం పోటీకి దిగవచ్చునేమో కానీ.. గెలవడం మాత్రం అంత ఈజీ కాదు.

# లిక్కర్ వ్యాపారం 1000 కోట్లపైనేనా

హైదరాబాద్, డిసెంబర్ 31, కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టేందుకు కొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాలంటే సంబరాలు అంబరాన్ని తాకాల్సిందే. తెలంగాణలో ఈసారి డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా భారీగా మద్యం అమ్మకాలు ఉంటాయని అంచనాలు వేస్తున్నారు. డిసెంబర్ 31న ఒక్కరోజే దాదాపు వెయ్యి కోట్ల రూపాయల మద్యం సేల్స్ అయ్యే ఛాన్స్ ఉందని ఎక్సైజ్ వర్గాలు భావిస్తున్నాయి.మరో రెండు రోజుల్లో ఇయర్ ఎండ్ అవుతోంది. దీంతో సెలబ్రేషన్స్ కోసం అంతా రెడీ అయిపోతున్నారు. ఆరోజు ఎలా ఎంజాయ్ చేయాలి అనే దానిపై పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఆరోజు చుక్క, ముక్క లేకుండా వేడుకలు జరగవు. మరీ ముఖ్యంగా మందుప్రియులు డిసెంబర్ 31న పీకల దాకా తాగి గడిచిన ఏడాది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉంటారు. కొత్త ఏడాది కలిసి రావాలని కోరుకుంటూ వేడుకలు చేసుకుంటారు. దీంతో తెలంగాణలో డిసెంబర్ 31న మద్యం ఏరులై పారుతుంది.డిసెంబర్ 31న దాదాపు వెయ్యి కోట్ల లిక్కర్ సేల్ జరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. డిసెంబర్ 31న కొత్త ఏడాది వేడుకలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే మద్యం స్టాక్ డిపోల నుంచి వైన్ షాపులు, బార్లకు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2వేల 620 మద్యం దుకాణాలు ఉండగా.. 19 మద్యం డిపోల ద్వారా ప్రభుత్వం లిక్కర్ సరఫరా చేస్తోంది. మూడు రోజుల్లో దాదాపు 565 కోట్ల విలువైన మద్యం లిస్ట్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇవాళ మద్యం డిపోలకు సెలవు అయినప్పటికి.. డిసెంబర్ 31ను దృష్టిలో పెట్టుకుని లిక్కర్ స్టాక్ పంపిణీకి ఓపెన్ లో ఉంచారు. మొత్తంగా ఈ డిసెంబర్ 31న ఒక్కరోజే వెయ్యి కోట్ల అమ్మకాలు జరిగే అవకాశం ఉందని మద్యం వ్యాపారులు, ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు.మరోవైపు న్యూఇయర్ సెలబ్రేషన్స్ నేపథ్యంలో మద్యం దుకాణాలు, కొనుగోళ్లపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 31న మద్యం దుకాణాలను అర్థరాత్రి 12 గంటల వరకు తెరిచి ఉండొచ్చంది. ఇక బార్లు, రెస్టారెంట్లు అర్థరాత్రి 1 గంట వరకు తెరిచి ఉంచవచ్చని ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో న్యూఇయర్ ను లిక్కర్ పార్టీతో వెల్ కమ్ చెప్పేందుకు సిద్ధమయ్యారు మద్యం ప్రియులు.

# చాపరాయి జలవిహారి పరిసరాలపరిశుభ్రం

డుంబ్రిగూడప్రపంచంలోనే పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జలవిహారి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది పరిసరాల చుట్టూ చెత్తాచెదారాలను ఏరిపారేస్తూ రోడ్లకు ఇరువైపులా శుభ్రపరుస్తున్నారు. దీంతో చాపరాయి జలవిహారి చుట్టూ ఎంతో పరిశుభ్రంగా చూపరులకు కనిపిస్తుండడంతో పర్యటకులతోపాటు పలువురు చాపరాయి సిబ్బందిని మెచ్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చాపరాయి జలవిహారి మేనేజర్ అప్పారావు, సిబ్బంది సూరిబాబు, రాజ్ కుమార్, సురేంద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలలో అన్నదానం

హైదరాబాద్భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 14వ తేదీ వరకు శబరిమలలోని నీలకల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ.. శబరికి వచ్చే భక్తులకు, అయ్యప్ప స్వాములకు మార్గమధ్యంలో అల్పాహారం,అన్నదానం,తాగునీరు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.. ఇందుకు సంబంధించిన బ్రోచర్ ను ఉస్మాన్ గంజ్ లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ప్రధాన కార్యాలయంలో భక్తులతో కలిసి ఆవిష్కరించారు.. 16ఏళ్ళుగా నీలకల్ లో వేలాది మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్టు చెప్పారు.

# కేసీఆర్ ఇక దూరమేనా



హైద్రాబాద్, డిసెంబర్ 31,దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసే అంశానికి పరిమితమై ఒక రోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించినా కేసీఆర్ గైర్హాజరు కావడం రాజకీయ చర్చకు దారి తీసింది. విమర్శలు, ప్రతివిమర్శలకు తావు లేని తీరులో జరిగిన ఈ సమావేశాలకు ఆయన దుమ్మా కొట్టడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలోనే హాట్ టాపిక్ అయింది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా పనిచేయడంతో పాటు ఆయన హయాంలోనే తెలంగాణ ఏర్పడినా ఇప్పుడు సంతాప తీర్మానంపై జరిగే చర్చలో ఆయన పాలుపంచుకోకపోవడంతో కేసీఆర్ చిత్తశుద్ధి ఇదేనా అనే ప్రశ్నలూ ఉత్పన్నమయ్యాయి.అయితే, కేసీఆర్‌కు ఈ సభ ఏం గౌరవం ఇచ్చిందా అంటూ ఎమ్మెల్యే హరీశ్ రావు కామెంట్ చేయడం వెనుక 'కేసీఆర్ ఇక సభకు ఎప్పటికీ రారు' అనే సంకేతాన్ని ఇచ్చారనే మాటలు వినిపిస్తున్నాయి. మన్మోహన్ సింగ్ మరణవార్త తెలిసిన వెంటనే సంతాప సందేశంలో ఆయన కృషిని కొనియాడిన కేసీఆర్, జరిగిన అంత్యక్రియలకు హాజరు కాకుండా కేటీఆర్‌ను పంపడం, కనీసం అసెంబ్లీలో జరిగే చర్చకైనా ఆయన హాజరు కాకపోవడం, ఈ సభ ఏం గౌరవం ఇచ్చిందంటూ హరీశ్ రావు కామెంట్ చేయడం, వీటన్నింటితో కేసీఆర్ ఈ సభకు హాజరయ్యే ఉద్దేశం లేదనే అంశాన్ని పరోక్షంగా చెప్పినట్లయిందనే మాటలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నుంచే వినిపిస్తున్నాయి. సభకు హాజరై ఉండి ఉంటే బాగుండేదని, అలా హాజరు కాకపోవడం ద్వారా విమర్శలకు తావు ఇచ్చినట్లయిందని, రాజకీయంగా బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల మధ్యే జరుగుతున్నాయి.మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానంపై చర్చలో భాగంగా కేసీఆర్ గురించి హరీశ్ రావు మాట్లాడుతూ ఉన్న సందర్భంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని నిర్దిష్ట అంశానికే పరిమితం కావాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పీకర్ వివరణ ఇస్తూ సంతాప తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొనాల్సిందిగా స్వయంగా తానే కేసీఆర్‌కు ఫోన్ చేసి రిక్వెస్ట్ చేశానని అని సభకు తెలియజేశారు హరీశ్ రావు స్పందించి "ఆ విషయంలో మేం కూడా చాలా మాట్లాడాల్సి వస్తుంది.. ఈ సభ కేసీఆర్‌కు ఏం గౌరవం ఇచ్చింది? సభలో కేసీఆర్ మాట్లాడాలనే అనుకుంటున్నారు కానీ ఈ సభ ఒక సభ లాగా నడుస్తలేదు. పీఏసీ (పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ) చైర్మన్ నియామకం విషయంలో ఇష్టమొచ్చినట్లు నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్‌కు గౌరవం ఇచ్చి ఆయనను అడిగి నిర్ణయం తీసుకున్నారా? పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న విషయంలో కేసీఆర్‌ను అడిగి నిర్ణయం తీసుకున్నారా?" అంటూ కామెంట్ చేశారు.మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసే తీర్మానంపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడిన మాటల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర గురించి ఎక్కువగా ప్రస్తావించడాన్ని ఇతర పార్టీల సభ్యులూ గమనించారు. రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ నాన్చివేత ధోరణి అవలంబించిందని, ఆలస్యం అవుతుండడంతో కేసీఆర్ ఒత్తిడి చేశారని, రాజీనామాలు కూడా చేయాల్సి వచ్చిందని, లాంటి మాటలతో బీఆర్ఎస్ ఈ సమావేశాలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేసిందనే అభిప్రాయమూ కొద్దిమంది ఎమ్మెల్యేలలో వ్యక్తమైంది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లోమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఢిల్లీలో జరిగిన అంత్యక్రియలకు వెళ్ళకపోగా కనీసం అసెంబ్లీలోనైనా చర్చలో పాల్గొనకపోవడం వివాదాస్పదమైంది. మన్మోహన్ సింగ్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన యూపీఏ పట్ల ఆయనకు ఉన్న కృతజ్ఞత. చిత్తశుద్ధి ఇదేనా అనే మాటలూ గులాబీ ఎమ్మెల్యేల నుంచి వ్యక్తమయ్యాయి. ఇప్పుడు సభకు గైర్హాజరు కావడం బాధ్యతా రాహిత్యమే కాక నిర్లక్ష్యం కూడా అనే గుసగుసలూ ఆ పార్టీ నేతల నుంచే వినిపించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, వేలెత్తి చూపడం లాంటివి సంతాప తీర్మానాలపై జరిగే చర్చ సందర్భంగా ఉండవని తెలిసినా ఎందుకు రాలేదనేది కీలకంగా మారింది.ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన కామెంట్లలోని 'గౌరవం' అనే పదానికి అర్థమేంటి అనే చర్చ మొదలైంది. గౌరవం లేనందుకే సభకు రాలేదు అని సమర్థించుకోవడంతో ఇకపైన ఎప్పటికీ సభకు కేసీఆర్ హాజరయ్యే ఉద్దేశం లేదా? ఈ విషయాన్ని హరీశ్ రావు తన కామెంట్ల ద్వారా చెప్పకనే చెప్పారా? హఠాత్తుగా ఈ టాపిక్‌ను ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చింది? సంతాపం తెలియజేయడానికి గౌరవానికి ఉన్న సంబంధమేంటి? తెలంగాణ వచ్చిన మన్మోహన్ సింగ్ హయాంలోనే అని చెప్తూనే సంతాప తీర్మానంపై చర్చలో ఎందుకు పాల్గొనలేదు? సీనియర్ సభ్యుడు, మాజీ సీఎం మాత్రమే కాకుండా ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగానూ ఉండి గైర్హాజరు కావడంలోని ఆంతర్యమేంటి?.. ఇలాంటివన్నీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చర్చించుకుంటున్నారు. హాజరవుతానంటూ కొద్దిమంది సీనియర్ ఎమ్మెల్యేలకు పరోక్షంగా కేసీఆర్ సంకేతం ఇవ్వడంతో కచ్చితంగా వస్తారనే అభిప్రాయంతో ఉన్నారు. హాజరుకాకపోతే పార్టీకి నష్టం కలుగుతుందని, విమర్శలకు ఆస్కారం ఇచ్చినట్లవుతుందని, రాకపోవడం తప్పవుతుందని లాంటి మాటలూ వినిపించాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య జరిగిన అంతర్గత చర్చలు వారికి కేసీఆర్ వ్యవహారశైలిపై ఉన్న అసంతృప్తికి నిదర్శనంగా మారాయి.

# రైతులకు భరోసా ఎప్పుడు...

నిజామాబాద్, డిసెంబర్ 31, పీఎం కిసాన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఏడాది రూ.6 వేలు రైతన్నలకు పెట్టుబడి సాయం అందిస్తుంది. మూడు విడతల్లో రూ.2 వేలు చొప్పున రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. పీఎం కిసాన్ నిధులు కలిగి ఏటా రూ.20 వేలు అని ఏపీలో, రూ.15 వేలు అని తెలంగాణలో ప్రస్తుత అధికార పార్టీలు ఎన్నికల హామీల్లో ప్రకటించాయి. హామీలు ప్రకటన ముందు పార్టీలు..అమల్లో వెనుకడుగు వేస్తున్నాయి. ఏపీలో 'అన్నదాత సుఖీభవ' పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవలె వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు...పెట్టుబడి సాయంపై ప్రకటన చేశారు. సంక్రాంతి తర్వాత అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని ప్రకటించారుగతంలో పంటల సాగుకు ముందు రైతు భరోసా పేరిట రూ.15 వేలు పెట్టుబడి సాయం అందించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వచ్చి ఆరు నెలలు దాటినా రైతులకు ఇస్తామన్న రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం అమలుకు నోచుకోలేదు. దీంతో చాలా మంది రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసే పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది రబీ సాగు ఆశాజనకంగా ఉంది, సకాలంలో వర్షాలు కురవడంతో సాగు కోసం రైతన్న పొలాలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రభుత్వం రైతులకు సకాలంలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి, పంటలకు మరింత ఊతం ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు.ఖరీఫ్ ముగిసి రబీ వస్తున్నా...ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయలేదని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది రైతులకు ఆ పథకం వర్తింపచేయాలంటే భారీగా నిధులు కావాలని, కానీ బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.4500 కోట్లు మాత్రమే కేటాయించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలుస్తోంది. ఈ విషయాన్ని టీడీపీ మేనిఫెస్టోలో పెట్టింది. ఈ పెట్టుబడి సాయం ఎప్పుడు అందుతుందా అని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.ఇక తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరాకు రూ. 10 వేలు రెండు విడతల్లో ఇచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటుతున్నా... ఇంకా విధివిధానాల కసరత్తే జరుగుతోంది. రుణమాఫీ, సన్న ధాన్యం బోనస్ తో రైతులకు ఉపశమనం కలిగించినా... రైతు భరోసా కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. రైతు భరోసా విధి విధానాలపై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ సబ్ కమిటీ ఇప్పటికే ప్రతిపక్షాలు, నిపుణులు, రైతుల సలహాలు స్వీకరించింది. ఉమ్మడి జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ కూడా చేసింది.

రైతు భరోసాను రైతు బంధు మాదిరిగా భూరికార్డుల ఆధారంగా కాకుండా.. సాగు భూమి లెక్కల ఆధారంగా అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వంలో రైతు బంధుకు పరిమితి లేదు. కొండలు, గుట్టలు, రహదారులు, అధికారులు, వ్యాపారులు, ఇలా ఎవరికైనా రైతు బంధు జమ అయ్యేది. కాంగ్రెస్ సర్కార్ అర్హులైన వారికి మాత్రమే రైతు భరోసా అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఇన్ని ఎకరాలకు రైతు భరోసా అందించాలని పరిమితి విధించనుంది. 5 నుంచి 10 ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గతంలో రైతుబంధు పట్టా భూములకే వచ్చింది. దీంతో అసైన్డ్ భూములు ఉన్నవారు నష్టపోయారు. కౌలు రైతులకు ప్రయోజనం లేకుండా పోయింది. ఇవన్నీ గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం వారి గురించి కూడా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. వీలైనంత త్వరలో రైతు భరోసా అందించాలని రైతులు కోరుతున్నారు.

# అవినీతి అధికారులపై పంజా....

హైదరాబాద్, డిసెంబర్ 31, 2024లో ఎసిబి పంజా విసిరింది. ప్రధానంగా ప్రభుత్వ అధికారుల అవినీతిపై దృష్టి సారించింది. ప్రభుత్వంలోని ప్రధాన శాఖలపై దృష్టి సారించింది. అందుకనుగుణంగా రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) చర్యలు తీసుకుంది. 170 మంది ప్రభుత్వ అధికారులు దుష్ప్రవర్తన, లంచం తీసుకుంటూ ఎసిబికి అడ్డంగా దొరికిపోయారు. ఈ ఏడాది రాష్ట్రంలో అవినీతిపై ఎసిబి ఛేదించిన కేసుల వివరాలు, సమాచారాన్ని తాజాగా పంచుకుంది.అవినీతిలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ శాఖలు అగ్రస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. పోలీసు శాఖలో కానిస్టేబుల్ నుంచి డిఎస్పీ వరకు 31 మంది లంచం తీసుకుంటూ పట్టుబడగా, రెవెన్యూ శాఖలో 19 మంది అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖలో 13 మంది అధికారులు, మరో ప్రధాన శాఖగా పేర్కొనే పంచాయత్ రాజ్ శాఖలో 24 మంది అధికారులు ఎసిబి వలకు చిక్కిన వారిలో ఉన్నారు. ఇక, ప్రధాన కేసుల విషయానికొస్తే..కుషాయిగూడకు చెందిన పోలీసు ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఓ కేసును క్లోజ్ చేసేందుకు రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. అలాగే హైదరాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. రూ. 3 లక్షలు అడ్వాన్స్ తీసుకుంటూ ఎసిబి అధికారులు చేతికి చిక్కాడు. అప్పటికే రూ. 5 లక్షలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు.సంగారెడ్డి ఇన్‌స్పెక్టర్ ఓ కేసులో రూ.1.5 కోట్లు డిమాండ్ చేశాడు. ముందుగా రూ. 5 లక్షలు పుచ్చుకుంటుండగా అడ్డంగా దొరికి పోయాడు. ఇక ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల విషయానికొస్తే? హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణపై ఎసిబి చర్యలు తీసుకుంది. అతని వద్ద 214 ఎకరాల భూమి, 29 ప్లాట్లు, బ్రాండెడ్ వాచ్‌లు, ఐఫోన్‌లు వంటి విలాసవంతమైన వస్తువులతో సహా రూ. 250 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించింది. నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వద్ద రూ.100 కోట్ల విలువైన ఆస్తులను కనుగొన్నారు. హైదరాబాద్ సిసిఎస్ ఎసిపి వద్ద రూ. 3.95 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తించి, చర్యలు తీసుకుంది. అదే విధంగా శామీర్‌పేట తహశీల్దార్ రూ. 20 లక్షలు లంచం డిమాండ్ చేసి రూ.10 లక్షలు నగదు తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఎసిబి నిందితులుగా తేల్చిన 170 మంది ప్రభుత్వ అధికారుల్లో 12 మందిని దోషులుగా కోర్టు నిర్ధారించింది. వారికి 1-4 సంవత్సరాల వరకు జైలు శిక్షలు విధించింది.

# పాలమూరు కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరు...

మహబూబ్ నగర్, డిసెంబర్ 31,మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకం కోసం టీ పీసీసీ అన్వేషణ మొదలుపెట్టింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మధుసూదన్ రెడ్డి అధ్యక్ష పదవికి ఎన్నికై రెండేళ్లు గడిచిపోవడం, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో జిల్లా అధ్యక్షుడు నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తులు మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. గడిచిన ఆసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిక్యాన్ని చాటింది. మొత్తం 14 సీట్లలో 12 చోట్ల విజయం సాధించింది.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించారు. జిల్లాలోని మహబూబ్ నగర్, దేవరకద్ర, జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీనే గెలిచింది. డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి ఆ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చాడని టాక్ కూడా ఉంది. ఇక మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని జడ్చర్ల , మహబూబ్ నగర్ , దేవరకద్ర మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు . ఇలాంటి సమయంలో ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ అందరినీ సమన్వయ పరుస్తూ, ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేసే విమర్శలను తిప్పికొడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగే, సమర్థుడైన సత్తా గల నాయకుడి కోసం టీ పీసీసీ వెతుకుతున్నట్లు సమాచారం.ముప్పై ఏండ్ల నుంచి పార్టీకి విధేయతగా పనిచేస్తూ, పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా, కష్టాల్లో, నష్టాల్లో పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న అనేకమంది పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. ఈ పదవిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలలోని పార్టీ ప్రముఖులు పలువురు ఆశిస్తుండడంతో పార్టీ అధిష్టానానికి అధ్యక్షుడి ఎంపిక ఓ సవాల్ మారింది. పదవిని ఆశిస్తున్న వారంతా అంగబలం, అర్థబలం ఉన్న వారే కావడంతో అందరినీ మెప్పించి, ఒప్పించి వారిలో ఒక్కరిని అధ్యక్షుడిగా ఎంపికచేయడం పీసీసీకి తలకు మించిన భారంగా మారిందట.మహబూబ్ నగర్ జిల్లాలో గల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులనే జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని అధిష్ఠానం పై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఓటు బ్యాంకు ఉన్న మూదిరాజ్ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు సంజీవ్ ముదిరాజ్, ఎన్పీ వెంకటేష్, జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లిం వర్గంలోని జహీర్ అక్తర్, రబ్బానీ, సిరాజ్ ఖాద్రీ ల పేర్లు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. కాగా, ఇప్పటికే పార్టీ అధిష్ఠానం, కొన్ని పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలతో టీపీసీసీ చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది.మొత్తంగా డీసీపీ నుంచి ఆరడజను మంది నేతలు పోటీ పడుతుండటంతో.. పార్టీ హైకమాండ్ ఎటు తేల్చుకోలేక పోతుదంట. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీసీసీ పదవి విషయంలో నేతల నుంచి అసంతృప్తు జ్వాలలు ఎగిసిపడకుండా బంతిని ఎమ్మెల్యేల కోర్టులోనే వదిలేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో డీసీసీ పీఠంపై కూర్చునే నేతలేవరో తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే అంటున్నారు.

# భూభాగోతాలకు చెక్...

వరంగల్, డిసెంబర్ 31, భూ సమస్యల పరిష్కారం, భూముల పరిరక్షణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చింది. ఈ పోర్టల్ ద్వారానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే ధరణి కారణంగా చాలా మంది భూముల నమోదులో పొరపాట్లు జరిగాయి. ఎక్కువ తక్కువ భూములు నమోదయ్యాయి. సాగులో లేని భూములను కూడా సాగు భూములుగా చూపించారు. దీంతో రైతులు అధికారుల చుట్టూ ఏళ్లుగా తిరుగుతున్నారు. సీసీఎల్ఏ కొన్ని సమస్యలు పరిష్కరించినా.. ఇప్పటికీ కలెక్టర్ల వద్ద వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక చాలా ప్రభుత్వ భూములు నాయకుల పేరిట పట్టాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో భూ అక్రమాలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా భూ భారతి చట్టం అమలు చేయాలని నిర్ణయించింది. ఇటీవలే అసెంబ్లీ, శాసన మండలిలో బిల్లు ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించింది. గవర్నర్ ఆమోదించగానే చట్టంగా మారుతుంది. అయితే కొందరు అధికారుల తీరుతో భూ రికార్డుల్లో తప్పులు జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. లంచాలకు ఆశపడి, ప్రభుత్వ పెద్దల మాటలు విని, బెదిరింపులకు భయపడి ఇతర కారణాలతో కొందరు అధికారులు రికార్డులు మారుస్తున్నారు. ఈ క్రమంలో భూ వివాదాలు పెరుగుతున్నాయి. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టంతో భూ సమస్యలకు చెక్ పెట్టాలని భావిస్తోంది.భూ భారతి చట్టాని రాష్ట్ర రెవెన్యూ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. అయినా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. భూముల వివరాలు తప్పుగా నమోదు చేసే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చట్టంలో నిబంధన పొందుపరిచారు. ఏ అధికారి స్థాయిలో తప్పు జరిగితే ఆ అధికారిపైనే చర్యలు తీసుకునేలా చట్టం ఉంది. అవసరమైతే ఆ అధికారిని ఉద్యోగం నుంచి తొలగించేలా నిబంధన చేర్చారు. ఇందుకు ఐఏఎస్ ఆఫీసర్లు కూడా అతీతులు కాదని సెక్రటేరియేట్ వర్గాలు తెలిపాయి.ఇక భూ సమస్యలను చాలా వరకు గ్రామస్థాయిలోనే పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రామాల్లో వీఆర్వోల స్థానంలో జే ఆర్వోలను నియమించాలని నిర్ణయించింది. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక జేఆర్వో ఉంటారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. ఈ నేపథ్యంలో కొత్తగా జేఆర్వో వ్యవస్థను తీసుకు రావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా4 11 వేల మందిని నియమించేలా కసరత్తు చేస్తోంది

# పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులకు జీతాలు చెల్లించారు.

హైదరాబాద్ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని మాజీ మంత్రి హరీష్ రావుఅన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోవడం సిగ్గుచేటు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పిల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# న్యూ ఇయర్ గిఫ్ట్ ..

## ఏపీలో ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండుగ

## 63.75 లక్షల మందికి రూ. 2717కోట్లు పంపిణీ

## దేవినేని ఉమామహేశ్వర రావు

గొల్లపూడి సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు గారు కీలక నిర్ణయం తీసుకున్నారని, స్పౌజ్ కేటగిరి కింద కొత్తగా 5,402 మంది వితంతువులకు పింఛను మంజూరు చేసినట్లు ఏపీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం గొల్లపూడి సాయిపురం కాలనీలో స్థానిక నేతలతో కలసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 3నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పెన్షన్ తీసుకోకుండా ఉన్న 50 వేల మందికి సైతం బకాయిలతో సహా అందించనున్నట్లు వివరించారు. ఎన్టీఅర్ గారు మొదలు పెట్టిన 75 రూపాయల పింఛన్ల ఈ రోజు నెలకు 4వేలు అయ్యిందని ఈ సందర్భంగా గుర్తు చేసారు.

ఐదేళ్ల పాటు వైసీపీ అరాచకాలతో రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల పాలు చేసిసర్వ నాశనసం చేసిందని, ధఃపాతాళానికి పడిపోయిన రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ చొరవతో మళ్లీ ఊపందుకుంటోందన్నారు. ఐదేళ్ల పతనం తర్వాత సీఎం చంద్రబాబు నేతృత్వంలో పునరుత్థానం దిశగా నవ్యాంధ్ర పయనం ప్రారంభిమైందన్నారు. 74ఏళ్ల వయస్సులో సీఎం చంద్రబాబు 18 గంటలు పైగా కష్టపడుతున్నారని, ప్రతి కార్యకర్త నాయకుడు స్పూర్తిగా తీసుకోవాలన్నారు. 2047 నాటికి తలసరి ఆదాయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ కావాలనే విషయాన్ని సీఎం చంద్రబాబు వివరించారని, ప్రజలూ తమ కుటుంబం 2047 ఏడాది నాటికి ఎలా ఉండాలో ఒక ఆలోచన చేయాలని, విజన్ తయారు చేసుకోవాలని చంద్రబాబు కోరినట్లు తెలిపారు.

ఇప్పటికే గోదావరి కృష్ణాను అనుసంధానం చేసి లక్షల ఎకరాలకు ప్రయోజనం కల్పించామని గుర్తు చేశారు. గోదావరి-పెన్నా అనుసంధానంతో రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుందన్నారు.

# సినిమా





## డ్రింకర్ సాయిగా సినీ అభిమానులను ఫిదా చేస్తున్న హీరో ధర్మ.. కాంతారా రేంజ్ లో ఇంట్రవెల్



కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో రూపొందించిన డ్రింకర్ సాయి చిత్రం తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి, మంచి స్పందనను పొందుతోంది. "బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్" అనే ట్యాగ్ లైన్‌తో రూపొందిన ఈ చిత్రంలో హీరో ధర్మ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. తాగుబోతు పాత్రకు తగిన లుక్, నటనతో అతను అందరి హృదయాలను గెలుచుకున్నాడు అని ఎంతోమంది సినీ ప్రేక్షకులు సోషల్ మీడియాలో అభినందిస్తున్నారు. ఇక ఈ సినిమా రివ్యూ విషయానికి వస్తే.. సరికొత్త కథతో వచ్చిన ఈ చిత్రంలో హీరో పాత్ర అందరిని ఆకట్టుకుంటుంది. యానిమల్, అర్జున్ రెడ్డి రేంజ్ లో ఈ హీరో పాత్రాన్ని తీర్చిదిద్దడం గమనర్హం. ధర్మ తన పాత్రకు అనుగుణంగా ఫిజిక్, లుక్స్‌ను బాగా మెయింటైన్ చేయడంతో పాటు, అతని రియలిస్టిక్ యాక్టింగ్ ప్రేక్షకులకు మంచి ఇంటెన్స్ అనుభూతి కలిగించింది. ప్రేమ, భావోద్వేగాలు, డాన్స్, ఫైట్స్ వంటి అన్ని అంశాల్లోనూ ధర్మ తనదైన శైలిని ప్రదర్శించాడు.

మాస్ ప్రేక్షకులకు కనెక్ట్ అయిన ఇంట్రడక్షన్

సినిమాలో ధర్మ ఇంట్రడక్షన్ సీన్ మాస్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. పాటలలో అతని డాన్స్ పర్ఫార్మెన్స్ ప్రత్యేకంగా నిలిచింది. అద్భుతమైన విజువల్స్‌తో పాటలు ప్రేక్షకులపై అమితమైన ప్రభావాన్ని చూపించాయి. ఈ సినిమాతో ధర్మ యువ హీరోలలో బెస్ట్ డాన్సర్ అనిపించుకున్నాడు. ప్రీ ఇంటర్వెల్‌లో అతని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, "కాంతారా" క్లైమాక్స్ సీన్స్‌ను గుర్తు చేసేలా ఉండి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. సెకండాఫ్‌లో వచ్చే అనాథాశ్రమంలో ఎమోషనల్ సాంగ్స్, మోంటే షార్ట్ సీన్స్ ప్రేక్షకుల హృదయాలను తాకాయి. విజయవాడ విజువల్స్ అద్భుతంగా ఉండటంతో ప్రేక్షకులు విశేషంగా ఆనందించారు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో ఫ్యామిలీ ఆడియన్స్, మహిళలను ఆకట్టుకునే సన్నివేశాలు అందరి హృదయాలను కదిలించాయి.

## దూరం పెట్టారంటూ నటి ఖుష్బూ సుందర్ ఆవేదన



తమిళనాడు రాష్ట్ర బీజేపీ వర్గాలు తనను దూరం పెట్టాయని మహిళా నేత, సినీ నటి ఖుష్బూ సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆవేదనను ఓ తమిళ మీడియాతో ఆమె పంచుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి. మిళనాడు రాష్ట్ర బీజేపీ వర్గాలు తనను దూరం పెట్టాయని మహిళా నేత, సినీ నటి ఖుష్బూ సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆవేదనను ఓ తమిళ మీడియాతో ఆమె పంచుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి.ఈ పరిస్థితులలో తన ఆవేదనను ఆమె ఓ తమిళ మీడియాతో పంచుకున్నారు. తనను రాష్ట్ర బీజేపీ నేతలు దూరం పెట్టి ఉన్నారని, తనను పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని, సమాచారం కూడా లేదంటూ ఆమె వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ విషయంగా బీజేపీ అధ్యక్షుడు అన్నామలైను ప్రశ్నించగా పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానాలు అన్నది తాను ఎవ్వరికీ ఇవ్వనని, ఈ వ్యవహారాలను పార్టీ నేత కేశవ వినాయగం చూసుకుంటారని, ఖుష్బూ ఆరోపణల గురించి తనకు తెలియదంటూ దాట వేయడం గమనార్హం.

## రెమ్యునరేషన్ తిరిగి ఇచ్చేసిన సాయి పల్లవి



చురల్ బ్యూటీ సాయి పల్లవి ఈ మధ్య ల స్పీడ్ పెంచింది. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేసి మెప్పిస్తుంది. ఫిదా తో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసిన ఈ అమ్మడు.ఆ తర్వాత చాలా రోజులు గ్యాప్ తీసుకుంది సాయి పల్లవి. ఆ టైం లో ఫ్యాన్స్ తెగ కంగారు పడ్డారు. సాయిపల్లవి ఇక పై లు చేయదా.? పెళ్లి చేసుకుంటుందా.? అంటూ రకరకాల అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఇక ఇప్పుడు సాయి పల్లవి కొత్త చేస్తోంది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్యతో కలిసి తండేల్ అనే చేస్తుంది. ఈ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మత్యకారుల జీవిత కథతో ఉండనుంది. ఈ కు కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సాయి పల్లవి ఒక కోసం రెమ్యునరేషన్ వెనక్కి ఇచ్చేసిందనే వార్త ఇప్పుడు వైరల్ గా మారింది.శర్వానంద్ హీరోగా నటించిన మూవీ పడి పడి లేచే మనసు. ఈ 2018లో విడుదలైంది. అందమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ లో పాటలు హిట్ అయినా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయితే ఈ నిరాశపరచడంతో సాయి పల్లవి తన రెమ్యునరేషన్ తిరిగి ఇచ్చేసిందని అంటున్నారు. తను సైన్ చేసిన రెమ్యూనరేషన్ మొత్తాన్ని నిర్మాతల నుంచి తీసుకోవడానికి అంగీకరించలేదట. దాంతో 40 లక్షలు త్యాగం చేసి, తన వైపు నుంచి నిర్మాతలకు అండగా నిలిచింది అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

## ఎనిమిదేళ్ల తర్వాత విడాకులు తీసుకున్న ఏంజెలీనా జోలీ



హాలీవుడ్ కపుల్స్ ఏంజెలీనా జోలీ, బ్రాడ్ పిట్ విడాకులు తీసుకున్నారు. 2005లో మిస్టర్? అండ్? మిస్సెస్? సినిమా ద్వారా దగ్గరైన ఈ జంట.. తర్వాత చాలా ఏళ్లు డేటింగ్ చేసింది. 2014లో పెళ్లి చేసుకోగా.. రెండేళ్లకే ఈ జంట విడాకులకు దరఖాస్తు చేసింది. 2019 ఏప్రిల్? నుంచి తాము విడిగా ఉంటున్నట్లు ప్రకటించుకుంది. అప్పటి నుంచి పిల్లల బాధ్యతను ఇద్దరూ చూసుకుంటున్నారు. అయితే, విడాకుల తర్వాత పిల్లల బాధ్యత ఎవరిది అనే అంశాన్ని కోర్టుకు తెలపకపోవడంతో ఇన్నేళ్లుగా వారి విడాకులను కోర్టు మంజూరు చేయలేదు. అయితే, ఈ జంటకు ఐదుగురు పిల్లలు ఉన్నారు. వారు మేజర్ అయ్యే వరకు తల్లిదండ్రులు ఇద్దరూ సంరక్షించాలని కోర్టు తెలిపింది. మొదటి నుంచి ఏంజెలీనా జోలి తన భర్త బ్రాడ్‌పిట్ పట్ల కర్కశంగా ప్రవర్తిస్తూ వస్తోంది. మీడియా మీట్‌లలో బ్రాడ్ పిట్ పట్ల నిర్లక్ష్య వైఖరి, విడాకుల పిటిషన్ వంకతో 9మిలియన్ డాలర్ల భరణం తీసుకోవడం, తాజాగా పిల్లల కస్టడీకి సంబంధించి డ్రామాతో ఆమె అభిమానులు విసిగిపోయారు. ఈ క్రమంలో బ్రాడ్ పిట్‌కు మద్ధతు పెరిగింది. బర్త్ డే పార్టీ పేరుతో తండ్రికి పిల్లల్ని దూరంగా తీసుకెళ్లిన సంఘటనలపై జోలి మీద ఫ్యాన్స్ ఫైర్ అయిన సంఘటనలు కూడా ఉన్నాయి.ఎంజెలీనా జోలీ 1996లో బ్రిటిష్-అమెరికన్ యాక్టర్ జానీ లీ మిల్లర్‌ని పెళ్లి చేసుకుని.. 18 నెలల తర్వాత విడిపోయారు. అయితే విడాకులు మాత్రం 1999లో తీసుకున్నారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో అమెరికన్ యాక్టర్ బిల్లీ బాబ్‌ను ఆమె రెండో పెళ్లి చేసుకుని.. మూడేళ్ల తర్వాత విడాకులు తీసుకుంది. ఇప్పుడు బ్రాడ్ పిట్‌తో కూడా తన బంధాన్ని తెంచుకుంది.

## అందంలో అప్సరస కానీ అవకాశాలు మాత్రం నిల్..



మెహరీన్ కౌర్.. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన కృష్ణగాడి వీర ప్రేమ గాద తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది ఈ చిన్నది. ఈ మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత ఫిల్లౌరి అనే హిందీ తో బాలీవుడ్లోకి కూడా అడుగుపెట్టింది. ఇక తిరిగి తెలుగులో తెలుగులో మహానుభావుడు, రాజా ది గ్రేట్ లాంటి సూపర్ హిట్ లనుఈ అందుకుంది. ఆతర్వాత తమిళ్ లోనూ అదృష్టం పరీక్షించుకుంది ఈ చిన్నది .కానీ అక్కడ సక్సెస్ కాలేకపోయింది.ఆ తర్వాత తెలుగులో వరుసగా జవాన్, పంతం, కవచం, లు చేసింది ఈ లన్నీ డిజాస్టర్స్ గా నిలిచాయి. అదే సమయంలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఎఫ్2 తో సాలిడ్ సక్సెస్ అందుకుంది. ఈ లో హానిగా కనిపించి మెప్పించింది.ఆ తర్వాత వరుసగా ఈ చిన్నది చేసిన లన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. చివరిగా ఎఫ్3 తో సక్సెస్ అందుకుంది. ఇదిలా ఉంటే అప్పట్లో పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు ఇప్పుడు హాట్ లుక్ లోకి మారిపోయింది.అవకాశాలు తగ్గుతున్నాయి భావిస్తుందో ఏమో కానీ గ్లామర్ షోతో రెచ్చిపోతుంది ఈ ముద్దుగుమ్మ. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కట్టిపడేస్తుంది. సన్నజాజిగా మారి మతిపోగొడుతోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన హాట్ ఫోటోలు కుర్రాళ్లకు నిద్ర పట్టకుండా చేస్తున్నాయి.

## డార్లింగ్ యాక్షన్ ప్లాన్ వచ్చేసిందిగా.. ఇక దబిడి దిబిడే



తన ప్లానింగ్‌తో మిగిలిన హీరోలకు నిద్ర లేకుండా చేస్తున్నారు ప్రభాస్. ఆర్నెళ్లకో ఎలా పూర్తి చేయాలో నన్ను చూసి నేర్చుకోండి అంటున్నారు. ఇప్పటికే రాజా సాబ్ షూటింగ్ 90 శాతం పూర్తైంది. ఇది కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నారు మారుతి. మరోవైపు నాన్ స్టాప్‌గా ఫౌజీ షూట్ జరుగుతూనే ఉంది. హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఫౌజీ షూటింగ్ 40 శాతం పూర్తైంది. ఎప్రిల్‌లోపే ఈ చిత్ర షూటింగ్ పూర్తి కానుందని తెలుస్తుంది. దీనికి కేవలం 90 రోజులు మాత్రమే డేట్స్ ఇచ్చారు ప్రభాస్. దీని తర్వాత స్పిరిట్ స్క్రిప్ట్‌తో ప్రభాస్ కోసం వేచి చూస్తున్నారు సందీప్ రెడ్డి వంగా. మే నుంచి ఈ చిత్రం సెట్స్‌పైకి రానుంది. స్పిరిట్ కోసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఎక్కువగా జరుగుతుంది. ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా జరుగుతున్నాయి. మేలో మొదలు పెట్టి డిసెంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేయాలనేది సందీప్ వంగా ప్లాన్. ఇందులో కొరియన్ స్టార్ డాంగ్ లీ కూడా నటించబోతున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి 2025లోనూ ఆర్నెళ్లకో ప్లాన్ చేస్తున్నారు రెబల్ స్టార్.



# క్రీడలు



## ఆసుపత్రిలో వినోద్ కాంబ్లీ డ్యాన్స్ చూశారా

## .. వైరల్ అవుతున్న వీడియో!


ఇటీవల తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన మాజీ క్రికెటర్

అతని మెదడులో రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారించిన వైద్యులు

ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్న వినోద్ కాంబ్లీ

కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోందని సోమవారం వైద్యుల వెల్లడి

తాజాగా ఆసుపత్రి సిబ్బందితో కలిసి హుషారుగా పాటలు పాడుతూ డ్యాన్స్ చేసిన వైనం




భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఇటీవల తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. కాంబ్లీ ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆయనను థానేలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. మూత్రనాళ ఇన్ఫెక్షన్, కండరాలు పట్టేయడం వంటి సమస్యలతో ఆసుపత్రిలో చేరాడు. అక్కడ కాంబ్లీకి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు అతని మెదడులో రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారించారు.

అయితే, ప్రస్తుతం కాంబ్లీ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోందని సోమవారం వైద్యులు వెల్లడించారు. ఈ క్రమంలో తాజాగా అతడు ఆసుపత్రి సిబ్బందితో కలిసి హుషారుగా పాటలు పాడుతూ డ్యాన్స్ చేశాడు. షారుఖ్ ఖాన్ నటించిన చక్ దే ఇండియా మూవీలోని పాటపై కాంబ్లీ స్టెప్పులేసిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూసిన క్రికెట్ అభిమానులు కాంబ్లీ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు.

## చివరి టెస్టు కోసం సిడ్నీ చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు

టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ

జనవరి 3 నుంచి సిడ్నీలో ఐదో టెస్టు

ఇప్పటికే సిరీస్ లో 2-1తో ఆధిక్యంలో ఉన్న ఆసీస్

చివరి టెస్టు నెగ్గి సిరీస్ సమం చేయాలని భావిస్తున్న టీమిండియా




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు కోసం టీమిండియా ఆటగాళ్లు సిడ్నీ చేరుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తోంది. అయితే, జట్టు వెంట కోహ్లీ కనిపించకపోవడం చర్చనీయాంశం అయింది.

సిరీస్ లో చివరిదైన ఈ టెస్టు సిడ్నీలో జనవరి 3 నుంచి 7వ తేదీ వరకు జరగనుంది. మెల్బోర్న్ టెస్టులో ఘోరంగా ఓడిపోయిన టీమిండియా... చివరి టెస్టులో నెగ్గి సిరీస్ సమం చేయాలని భావిస్తోంది.

ఈ ఐదు టెస్టుల సిరీస్ లో టీమిండియా తొలి టెస్టు నెగ్గగా, రెండో టెస్టులో ఆసీస్ నెగ్గింది. మూడో టెస్టు డ్రాగా ముగియగా... నాలుగో టెస్టును ఆసీస్ కైవసం చేసుకుని సిరీస్ లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి టెస్టులో టీమిండియా గెలిస్తే సిరీస్ సమం అవుతుంది. ఆసీస్ గెలిస్తే సిరీస్ వారి వశం అవుతుంది. కనీసం డ్రా చేసుకున్నా ఆసీస్ సిరీస్ విజేతగా నిలుస్తుంది.

## 'కింగ్ ఈజ్ డెడ్'.. కోహ్లీ దారుణ ఫామ్‌పై ఆర్సీబీ మాజీ కోచ్

పెర్త్‌లో సెంచరీ తర్వాత వరుసగా విఫలమవుతున్న కోహ్లీ

'కింగ్' ఇప్పుడు బుమ్రా వశమైందన్న సైమన్ కటిచ్

ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 30 వికెట్లు పడగొట్టిన పేసర్

మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్టులో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దారుణంగా విఫలం కావడంపై ఆర్సీబీ మాజీ కోచ్, ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ సైమన్ కటిచ్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'ది కింగ్ ఈజ్ డెడ్' అని వ్యాఖ్యానించాడు. ఆస్ట్రేలియా నిర్దేశించిన 340 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత జట్టు 184 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. అత్యంత కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ 5 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ నమోదు చేసిన కోహ్లీ ఆ తర్వాతి నుంచి పేలవ బ్యాటింగ్‌తో విమర్శలు కొనితెచ్చుకున్నాడు. పెర్త్ టెస్టు సెంచరీ తర్వాత కోహ్లీ వరుసగా 7, 11, 3, 36, 5 పరుగులు చేశాడు.

కోహ్లీ ఫామ్‌పై కటిచ్ మాట్లాడుతూ.. 'ది కింగ్ ఈజ్ డెడ్' అని విమర్శించాడు. అతడు తబడుతున్నాడని, 'కింగ్'ను ఇప్పుడు బుమ్రా తీసేసుకున్నాడని పేర్కొన్నాడు. కోహ్లీ చాలా నిరుత్సాహంగా కనిపిస్తున్నాడని, అది అతడికి పెద్ద ఎదురుదెబ్బ అని తెలిపాడు. ఈ సిరీస్‌లో బుమ్రా అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటికే 12.83 సగటుతో 30 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటి వరకు 44 టెస్టులు ఆడి 203 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. కాగా, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చివరిది, సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే చివరి టెస్టు జనవరి 3 నుంచి సిడ్నీలో ప్రారంభం కానుంది.

## క్రికెట్ లవర్స్‌కు పండుగే.. 2025లో భారత క్రికెట్ జట్టు షెడ్యూల్స్ ఇవే




ఏడాది ఆరంభం నుంచి చివరి వరకు టీమిండియా ఫుల్ బిజీబిజీ

జనవరి 3న ఆస్ట్రేలియాతో టెస్ట్ మ్యాచ్ నూతన ఏడాది ప్రారంభం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, స్వదేశంలో ఆసియా కప్ సహా పలు ద్వైపాక్షిక సిరీస్‌ల ఖరారు

బంగ్లాదేశ్, వెస్టిండీస్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలతో ఖరారైన షెడ్యూల్స్

అర్హత సాధిస్తే జూన్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్, వేసవిలో ఐపీఎల్ షెడ్యూల్

మరికొన్ని గంటల్లోనే 2024 ఏడాది కాలగర్భంలో కలిసిపోనుంది. క్రీడారంగంలో క్రికెట్ విషయానికి వస్తే ఈ సంవత్సరం భారత్ జట్టుకు బాగానే కలిసి వచ్చింది. ముఖ్యంగా 'ఐసీసీ టీ20 వరల్డ్ కప్'ను టీమిండియా ముద్దాడింది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ ట్రోఫీని భారత్ జట్టు గెలుచుకుంది. ఇక, పలు ద్వైపాక్షిక సిరీస్‌లను కూడా సొంతం చేసుకుంది. అయితే, మెల్‌బోర్న్ టెస్ట్ మ్యాచ్‌లో ఓటమితో ఏడాదికి వీడ్కోలు పలకాల్సి వచ్చింది.

భారత జట్టు సరికొత్త ఉత్సాహంతో కొత్త ఏడాది 2025లో తన క్రికెట్ ప్రయాణాన్ని మొదలుపెట్టనుంది. జనవరి 3న సిడ్నీలో ఆస్ట్రేలియాతో టెస్ట్ మ్యాచ్ ద్వారా ఈ ఏడాదిని ఆరంభించనుంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత టెస్ట్ స్పెషలిస్ట్‌లు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీ20 జట్టు స్వదేశంలో ఇంగ్లాండ్‌తో ఐదు టీ20 సిరీస్ ఆడనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రెండు జట్లతో టీమిండియా వన్డే సిరీస్‌లు ఆడనుంది.

హైబ్రీడ్ మోడల్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా ఆడనుంది. భారత మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత వేసవిలో ఐపీఎల్ సందడి ఉంటుంది. మార్చి 14 నుంచి మే చివరి వరకు షెడ్యూల్ ఉంటుంది. ఆ తర్వాత జూన్ 11 నుంచి లార్డ్స్ వేదికగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. టీమిండియా అర్హత సాధిస్తే ఈ మ్యాచ్‌లో ఆడుతుంది.

అక్టోబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ద్వైపాక్షిక సిరీస్‌లు ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు జరగనున్నాయి. ద్వైపాక్షిక సిరీస్‌లలో భాగంగా భారత జట్టు 13 టీ20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.

2025లో టీమిండియా షెడ్యూల్ ఇదే

జనవరి-ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌తో 3 వన్డేలు, 5 టీ20లు (స్వదేశంలో)

తొలి టీ20- జనవరి 22 (చెన్నై)

రెండవ టీ20- జనవరి 25 (కోల్‌కతా)

మూడవ టీ20- జనవరి 28 (రాజ్‌కోట్)

నాలుగవ టీ20 - జనవరి 31న (పుణె)

ఐదవ టీ20- ఫిబ్రవరి 2 (ముంబై)

తొలి వన్డే - ఫిబ్రవరి 6 (నాగ్‌పూర్)

రెండవ వన్డే - ఫిబ్రవరి 9 (కటక్)

మూడవ వన్డే - ఫిబ్రవరి 12 (అహ్మదాబాద్)

ఫిబ్రవరి-మార్చి 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ (యూఏఈ/పాకిస్థాన్)

1. ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్- ఫిబ్రవరి 20 (దుబాయ్)
2. భారత్ వర్సెస్ పాకిస్థాన్ - జనవరి 23 (దుబాయ్)
3. ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ -మార్చి 1 (దుబాయ్)

జూన్-ఆగస్టులో ఇంగ్లండ్‌లో పర్యటన

1వ టెస్ట్ జూన్ 20 -24 (లీడ్స్)

2వ టెస్ట్ జూలై 2 -6 (బర్మింగ్‌హామ్)

3వ టెస్ట్ జూలై 10 - 14 (లండన్)

4వ టెస్ట్ జూలై 23 -27 (మాంచెస్టర్)

5వ టెస్టు జూలై 31 - ఆగస్టు 4 (లండన్)

ఆగస్టు 2025లో బంగ్లాదేశ్‌లో టీమిండియా పర్యటన %-% 3 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు

అక్టోబర్ 2025లో స్వదేశంలో వెస్టిండీస్‌తో 2 టెస్టులు

అక్టోబర్ 2025లో స్వదేశంలో టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్

అక్టోబరు-నవంబర్ 2025లో ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా. 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల షెడ్యూల్.

## అభిషేక్ శర్మ పెను విధ్వంసం...

## 96 బంతుల్లోనే 170 రన్స్!

విజయ్ హజారే ట్రోఫీలో సౌరాష్ట్రపై చెలరేగిన అభిషేక్ శర్మ

60 బంతుల్లోనే సెంచరీ... మొత్తంగా 96 బాల్స్‌లో 170 పరుగులు

ఈ మెరుపు ఇన్నింగ్స్ లో ఏకంగా 8 సిక్సర్లు, 22 ఫోర్లు

ఐపీఎల్ లో ఎస్ఆర్‌హెచ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న యంగ్ ప్లేయర్




విజయ్ హజారే ట్రోఫీలో టీమిండియా యువ ఆటగాడు అభిషేక్ శర్మ పెను విధ్వంసం సృష్టించాడు. పంజాబ్ కెప్టెన్‌గా ఉన్న అతను సౌరాష్ట్రతో మ్యాచ్ లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 60 బంతుల్లోనే శతకం బాదాడు. మొత్తంగా ఈ మ్యాచ్ లో అభిషేక్ 96 బంతులు ఎదుర్కొని 170 పరుగులు చేశాడు.

ఈ మెరుపు ఇన్నింగ్స్ లో 8 సిక్సర్లు, 22 ఫోర్లు ఉన్నాయి. అలాగే పంజాబ్ జట్టులో మరో ఆటగాడు ప్రభ్‌సిమ్రన్ సింగ్ కూడా 95 బంతుల్లోనే 125 రన్స్ చేశాడు. ఇలా ఈ ఇద్దరూ సౌరాష్ట్ర బౌలర్లపై విరుచుకుపడడంతో పంజాబ్ టీమ్ 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 424 పరుగుల భారీ స్కోరు చేసింది.

కాగా, అభిషేక్ శర్మ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)కు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. గత సీజన్‌లో ఓపెనర్‌గా పలు భారీ ఇన్నింగ్స్‌లతో అభిమానులను అలరించాడు. ఆ తర్వాత టీమిండియా టీ20 జట్టులో కూడా చోటు దక్కించుకున్నాడు.

ఇక ఈ యంగ్ టాలెంట్‌కు భారత మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ మెంటార్ గా ఉన్న విషయం తెలిసిందే. ఆయన మార్గదర్శకత్వంలోనే అభిషేక్ గత కొంతకాలంగా బాగా రాణిస్తున్నాడు.







## ఆంగ్ల నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలను అధిరోహించాలి
## మేడ్చల్ , మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



ప్రజాబలం పద్ధతి మెట్లు మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 31:ఆంగ్ల నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలను ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించేలా ముందుకు సాగాలి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్.

ఈ నూతన సంవత్సరంలో మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం %-%2025 లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, మంచి ఆశయాలతో ముందుకెళ్ళాలని సూచించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఉన్నతాశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ, కలెక్టర్ గౌతమ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఏం పిల్లడో వెళదాం వస్తావా పాట
# ప్రోమో ఆవిష్కరణ




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 31:విజిల్ ఫోక్ యూట్యూబ్ ఛానల్ లో నిర్మాణమైన జానపద సాంగ్ ను ప్రముఖ రచయిత విత్తనాల శ్రీనివాస్ రచించిన యూట్యూబ్ సాంగ్ "ఏం పిల్లడో వెళదాం వస్తావా" పాట ప్రోమో ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళ వారం స్థానిక పంచముఖి ఆలయం లో నిర్వహించారు. ఈ పాట ప్రోమోను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్, నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని, అంజనీపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పిల్లి రవి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం లు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,యూట్యూబ్ ఛానల్‌ను ఏర్పాటు చేసిన కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సునార్కర్ రాంబాబును అభినందించారు. జానపద పాటలకు ప్రజలల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుండటం సంతోషకరమని, రాబోయే కాలంలో వీటితో పాటు సందేశాత్మక లఘు చిత్రాలను తీసి ప్రజలకు మరింత ప్రభావవంతమైన కంటెంట్ అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాట రచయిత విత్తనాల శ్రీనివాస్, ప్రొడక్షన్ ఇంచార్జి ముదారపు శేఖర్, అసిస్టెంట్ కొరియోగ్రాఫర్లు సాయి, శ్రీరామ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో
## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

ఖమ్మం తెలంగాణలో మరో విద్యార్థ ఆత్మహత్య చేసుకున్నాడు. మధిర మండలం కిష్టాపురం ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సాయివర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుపకపానేజ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది..

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే
# వారిపై కఠిన చర్యలు

### -పోలీసులు అంటేనే భద్రత భరోసా...
### -రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 31 : ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల పోలీసులు కఠినముగా వ్యవహారించాలని రామగుండం కమీషనరేట్ పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్










పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మందమర్రి పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డీసీపీతో కలిసి తనిఖీ చేశారు. ముందుగా ఏ.సీ.పి, స్థానిక సీ.ఐ, ఎస్.ఐ లు కమిషనర్ కి మొక్కలను అందజేసి స్వాగతం పలుకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు ప్రతి దరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో అప్లోడ్ చేసి రిసిప్ట్ ఇవ్వాలన్నారు. ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని లాక్ అప్ రూమ్, రైటర్ రూమ్, రికార్డ్స్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను తెలుసుకున్నారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రజలు సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని సూచించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ శివనీతి రాజశేఖర్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆఫ్ ఇండియా పట్టణ
# అధ్యక్షుడిగా మొయ్యి రాంబాబు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 31 : మాల మహానాడు ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మొయ్య రాంబాబును నియమించారు. ఈసందర్భంగా మంగళవారం బస్టాండ్ లో స్థానిక మాల మహానాడు ఆఫ్ ఇండియా నాయకులు మొయ్య రాంబాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మార్త కుమారస్వామి, కనకం రవీందర్, గంధం పున్నం, గొట్టే అశోక్, మామిడి క్రాంతి, సొత్కు ఉదయ్, గాదె రవివర్మ, సత్యంబాబు, రవికుమార్ లు పాల్గొన్నారు.













## సీతారామచంద్ర స్వామినీ దర్శించుకున్న న్యాయమూర్తి



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 31 కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అపర భద్రాద్రిగా విలసిల్లుతున్న ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ధనుర్మాసం సందర్భంగా హుజురాబాద్ కోర్టు అడిషనల్ మెజిస్ట్రేట్-%×%, పద్మ సాయి శ్రీ వారి కుటుంబ సమేతంగా శ్రీ స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి మెమెంటోను బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యానిర్వహణాధికారి, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

హైదరాబాద్ యువత మత్తు పదార్థాలను వీడి మంచి భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలని కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కేపీహెచ్బీ సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన ర్యాలీలో భాగంగా సే నోటు డ్రగ్స్ ర్యాలీలో పాల్గొని యువతకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసగా మారి ఎంతోమంది యువత చెడిపోతున్నారని వాటి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ నేపథ్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ర్యాలీని చేపట్టామన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని వారు దేశాన్ని మార్చే దిశగా ముందుకు వెళ్లాలి కానీ కొంతమంది చెడు వ్యసనాలకు బానిసగా అవుతున్నారని అలాంటివారు ఎవరైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని వారికి కౌన్సిలింగ్ కూడా ఇచ్చేందుకు తమ సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## కూరగాయల వ్యాపారి దారుణ హత్య

తిరుపతి నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్లో ఒక కూరగాయల వ్యాపారి ని హత్య చేసారు. కత్తిపోట్లకు గురైన వ్యక్తి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు.

మృతుడు కలికిరి కి చెందిన కూరగాయల వ్యాపారి అజమతుల్లా (38)గా పోలీసులు గుర్తించారు. హత్య చేసిన వ్యక్తి నిమ్మకాయల వీధికి చెందిన రుద్ర, అతని కుమారులు యశ్వంత్ కళ్యాణ్ లు. మృతుడికి ఇవ్వవలసిన చిన్నపాటి అప్పు కోసం గొడవపడి హత్య చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. హంతకుడు తో పాటు ఇరువురు కుమారులను, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

## ఉత్పత్తితోపాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత -మందమర్రి ఏరియా జిఎం జి దేవేందర్



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 31:మందమర్రి ఏరియా 2 వ స్ట్రక్చర్ సమావేశం మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏఐటియూసి) యూనియన్ తో నిర్వహించారు. ఈ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ సెక్రటరీ అక్బర్ అలీ ఏఐటీయూసి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జి.ఎం జి.దేవేందర్ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కే.కే -5 బ్యాంక్ షెడ్ రూఫ్ రిపేర్, శాంతి ఖని గని యొక్క భవిష్యత్తు కార్యచరణ ప్రణాళిక గురించి, కాసిపేట గనికి సంబంధించి సేఫ్టీ మెటీరియల్ గురించి, మందమర్రి ఏరియా క్వార్టర్స్ డ్రైనేజ్ సిస్టంనీ సరిచేయాలని, అదేవిధంగా యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలను 250 రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జి.ఎం జి దేవేందర్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,ఎస్.ఈ ఐ.ఈ.డి ఫణి కుమార్, సివిల్ ఎస్.ఈ రాము,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 : జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెకోపోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 312 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక టిపులో దాదాపు 30 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరుగలేదని తెలిపారు. ఓవర్ లోడ్తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2023 సంవత్సరంలో 32 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 360 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో 139 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్ళలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని / ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ యాక్షన్ మొదలు పెట్టిన హైడ్రా

హైదరాబాద్ హైదరాబాద్ ఖాజాగుడ లోని భగీరథ చెరువు బఫర్ జోన్ లో ఆక్రమణలపై హైడ్రా నడుం బిగించింది. భగీరథ చెరువు బఫర్ జోన్ లో 4 ఎకరాల ఖాళీ స్థలం చుట్టూ అక్రమార్కులు ఫెన్సింగ్ వేసినట్లు గుర్తించారు. సదరు ఫెన్సింగ్ ను హైడ్రా మంగళవారం కూల్చివేసింది. ఆ స్థలంలో ఉన్న వైన్స్ షాప్ ను తక్షణమే ఖాళీ చేయాలంటూ హైడ్రా అధికారులు ఆదేశాలు జారీ చేసారు. .

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

సంగారెడ్డి కంది మండలం ఉత్తరపల్లిలో జరిగిన యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. సోమవారం రాజు 35) దారుణ హత్యకు గురైయాడు. అతని భార్యే భర్తని ప్రియుడితో కలిసి హత్య చేయించినట్లు నిర్ధారించారు. ముందు పోలీసుల విచారణలో ఏమి తెలియనట్టు భార్య అమాయకత్వం ప్రదర్శించింది. మృతుడు రాజు, సుమలతలు లవ్ మ్యారేజ్ చేసుకుని క్యాంటీన్ లో కలిసి పని చేస్తున్నారు. క్యాంటీన్ లో హెల్పర్ గా పని చేస్తూ వంట మాస్టర్ తో సుమలత వివాహేతర సంబంధం పెట్టుకుంది. విషయం రాజుకు తెలిసింది. దాంతో గత కొన్నిరోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి. భార్య విషయం ప్రియుడికి చెప్పి మర్డర్ స్కెచ్ వేసింది. మందు తాగుదామని పిలిచి ప్రియురాలి భర్తను ప్రియుడు హత్య చేసాడు.

## టెంట్ హౌస్ లో అగ్ని ప్రమాదం

ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ సెంటర్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో షార్ట్ సర్క్యూట్ తో శ్రీ రాజరాజేశ్వరి టెంట్ హౌస్ పూర్తిగా దగ్ధం అయింది. సుమారు కోటి పాతిక లక్షల రూపాయలు నష్టం జరిగి ఉంటుందని యజమాని అంటున్నారు. టెంట్ హౌస్ లో నుంచి పొగలు రావడంతో షాపు యజమానికి స్థానికులు సమాచారం ఇచ్చారు. అయన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెవడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించారు. మంటలు ఎంతకీ అదుపులోకి రాకపోవడంతో నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.






## రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- లోయర్ మానేర్ డ్యాం నుండి కాకతీయ కెనాల్ ద్వారా నీటి విడుదల.
- సంతోషం వ్యక్తం చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.
- నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్..



కరీంనగర్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 31 యాసంగి సీజన్ సంబంధించి రైతులకు కాకతీయ కెనాల్ ద్వారా మంగళవారం నుండి విడుదల చేశామని దీన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించి లోయర్ మానేరు జలాశయం నుండి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టు సాగుకు నీటి విడుదలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం రెగ్యులేటర్ గేటు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.గతంలో చెప్పినట్టుగా రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు.సన్నాలకు బోనస్ తో రైతుల్లో సంతోషం నింపామని సంక్రాంతి నుండి రైతు భరోసా నిధులు విడుదలకు సన్నహకలు పూర్తి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరసిల్లాలని,నాపై ఉంచిన నమ్మకాన్ని మరింత బాధ్యతయుతంగా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

## జనవరి 4 5 సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

బద్వేలు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ కడప జిల్లా 12వ మహాసభలు జనవరి 4 5 తేదీలలో కడప నగరంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ కోరారు ఉదయం జిల్లా మహాసభల కరపత్రాలను పెండ్లిమర్రి మండల కేంద్రంలో విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ మాట్లాడుతూ జనవరి 4వ తేదీ కడప నగరం లో ఉదయం 10 గంటలకు జియోన్ కాలేజీ నుంచి ర్యాలీ ప్రదర్శన అనంతరం ఐటిఐ సర్కిల్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా కర్నూల్ మాజీ శాసనసభ్యులు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు ఈ మాసభలో సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ చేసిన కృషిని సమీక్ష చేసి రానున్న కాలంలో ప్రజల సమస్యల పట్ల పార్టీ చేయవలసిన పోరాటాల పైన చర్చలు జరుగుతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కడప జిల్లా అభివృద్ధి మీద నిర్లక్ష్యంగా ఉన్నారని ఆయన విమర్శించారు పేదలకు పెద్దదాసర్పల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 330 లో సాగులో ఉన్న పేదలకు భూ పంపిణీ అమలు చేయాలన్నారు విభజన హామీలో భాగంగా కడప స్టీల్ ప్లాంట్ నిర్మించాలని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని రైతులకు గిట్టుబాటు ధర సౌకర్యం కల్పించాలని గ్రామీణ పేదలకు భూ పంపిణీ అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రెగ్యులర్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని సిమెంట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని పర్మినెంట్ చేయాలని జిల్లాలో చిన్న తరహా పరిశ్రమలకు సబ్సిడీలతో ప్రోత్సహించాలని నాపరాయి పరిశ్రమలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని మహిళలకు భద్రత కల్పించాలని విద్య వైద్యం విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళనలు రూపకల్పన చేస్తారన్నారు చేతివృత్తులు అభివృద్ధి కోసం సామాజిక తరగతులు పై జరుగుతున్న వివక్షత పైన మహాసభలో చర్చిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చెన్నప్ప మల్లేష్ వెంకటరమణ బాల గంగయ్య పగడాలయ్య ఉత్తయ్య ఈశ్వరయ్య లక్ష్మి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి గ్రామంలో పెన్షన్ పండుగ తెలుగుదేశం పార్టీ నాయకుడు బొంజి బాబు..



దుంబ్రిగూడ ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఓ పండుగ వాతావరణంల ఉందని తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు బొంజి బాబు అన్నారు. మండలంలోని కొర్ర పంచాయితీకొర్ర గ్రామం, సంఘం వలస గ్రామాలలో పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో తెలుగుదేశం పార్టీ అధినేత , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను అందిస్తున్నారని చెప్పారు. ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా పెన్షన్ దారుల కోసం ఒకటవ తారీఖు ముందే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత ఆయనదేనని చెప్పారు. దీనిని ప్రతి ఒక్క పెన్షన్ దారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ గా బాధ్యతలు చేపట్టిన విజయానంద్

అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈరోజు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో టిటిడి,దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానాల వేద పండితుల మధ్య సిఎస్ గా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయి ప్రసాద్, యం.టి.కృష్ణబాబు, టిటిడి ఇఓ శ్యామల రావు, జిఏడి కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే,జయలక్ష్మి, కుమార్ విశ్వజిత్, పలువురు కార్యదర్శులు ఇతర అధికారులు సిఎస్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com